జ్ఞానమే మెట్టు అంటారు. తెలుసుకొన్న జీవుడే మెట్టు అనండి గాని జ్ఞానమే మెట్టు అంటే ఎట్లా? మానవ జన్మపై మెట్టు అంటారు. వీళ్ళలోను అవివేకులున్నారు. కుక్క ఉన్నది. అది చాల వివేకం కలిగి ఉన్నది. వీళ్ళు చెప్పేదాన్ని బట్టి చూస్తే దీనికేది జన్మ? వాడికే జన్మ? వాటికి మాత్రం జ్ఞానం లేదూ? తెలియదా? వాటి స్వజాతి వాటికి, తెలుస్తునే ఉందికదా. పిల్లి మరొక పిల్లి, ఎదురైతే అదేజాతి అని తెల్సుకుని దగ్గరకు పోతుంది. పూర్వజన్మలో అట్లా చేశాను. వీడు నా కొడుకు, యీామె నా తల్లి అని చెప్తున్నారట కదా! చచ్చిపోయి ఈ శరీరం వచ్చేదాకా ఎక్కడ ఉన్నట్లు? ఆ సంగతి చేప్తే జన్మల సంగతి ఆలోచిద్దాం. ఆత్మ అంతా నిండి ఉన్నదని కదా తేలుతున్నది, దాన్ని నేను చంపాను. అది ఎక్కడకు పోయింది? శక్తిలోనే కలిసిపోయింది. ఈ జీవం చేత ఆ జీవం చచ్చి పోయింది. శక్తి శక్తిలో కలవక ఎక్కడకు పోతుంది? ఇక్కడి దిక్కడే తేలకపోతే జన్మలను గురించి ఏమాలోచిస్తాం? నాలుగు రోజులనాడు అన్నంలో ఏమేసి పెట్టామో గుర్తుండటం లేదు. అక్కడదాకా ఏంపోతాం? పూర్వజన్మ గుర్తులున్నై అని చేప్పేవాళ్ళు ఒకటి అడ్డం వెయ్యొచ్చు. "నిద్రలో ఏం తెలుస్తుంది? అందుకు ముందు తెల్సు. వాళ్ళకి శరీరం వచ్చిన తర్వాత వెనకటివి గుర్తున్నై" అని. శరీరమున్నప్పుడేగా నిద్ర, ఆకలి. శరీరం లేకపోతే, ఆకలి లేదు. - నిద్ర లేదు. (నిద్ర లేనప్పుడు మరుపేమిటి?) పూర్వ జన్మ అంటే- పూర్వానికి పూర్వం, దానికి పూర్వం, అట్లా పోయినా అసలు దగ్గరికే పొతుంది. ఆ జన్మలో తాను చేస్తున్నదేమి లేదుగా (తర్వాత జన్మ ప్రారబ్ధంకావటానికి). నీకు పూర్వజన్మ సంస్కారమన్నారొకాయన. పూర్వ జన్మలో సత్కర్మ చేయటానికి ముందు జన్మలో చేసిఉండాలికదా. అంతకు ముందుకు, అసలేదో అదే చేయించటానికి అన్ని జన్మలకు కూడ (కర్త) అన్నాను. తెల్సిన వాడికి జన్మలు లేవు. తెలియని వాడికి ఏది ఎమౌతుందో తెలియదు.

ప్రశ్న :- అమ్మ! ఈ జన్మలో అనుభూతి పొందలేకపోతే వచ్చే జన్మ కూడ అలానే ఉంటుంది. ఇలా జన్మల్లో పడి కొట్టుకుపోవడం అని తలుచుకుంటే మనసుకి జిజ్ఞాసగా ఉంది.

అమ్మ : అట్లా అంటే భయంకాదు! ఉద్దేశం చెప్పటంలో ఒకటేనమ్మ. మధ్యలో వీళ్ళు అర్థం చెప్పేటప్పుడు తేడా వస్తుంది. ఇప్పుడు జన్మ పరంపర సంగతే ఉందనుకో (మధ్యలోనే)

ప్రశ్న :- ఈ జన్మ, ఈ జన్మ తర్వాత మరో జన్మ, కృషి చెయ్యలేక ఇలానె జన్మల్లో పడి కొట్టుకోకుండ దీన్నించి వేరు పడడానికి అన్నారు.

అమ్మ :— రానీ, జన్మలు ఇస్తే వస్తున్నాయి. ఇదివరకు జన్మ ఉందో లేదో తెలియదు. ఉన్నా అది మనకు గుర్తు లేదు. ఇస్తే ఎత్తుతాం జన్మ. ఇవ్వకపోతే లేదు. జన్మ పరంపర అంటే_జన్మ ఆత్మకా, శరీరానికా అనుకుంటే శరీరం జడం అంటున్నారు. జడం అనే దానికి జన్మ ఏమిటి? వాళ్ళు చెప్పిన ప్రకారం చూచుకున్నా, శరీరం ఇక్కడ వదలి, ఆత్మ ఎక్కడో లయమవుతోంది. అది మారదంటున్నారు. కాబట్టి జన్మ ఒకటే.

(అమ్మతో సంభాషణలు మొదటి భాగం నుండి)

శ్రీ శివపంచాక్షరీ స్తోత్రమ్

1 శ్లో॥ ఓం నాగేంద్ర హారాయ త్రిలోచనాయ
భస్మాంగరాగాయ మహేశ్వరాయ
నిత్యాయ శుద్ధాయ దిగంబరాయ
తస్మై నకారాయ నమశ్శివాయ ॥

2 శ్లో॥ మందాకినీ సలిల చందన చర్చితాయ
నందీశ్వర ప్రమథనాథ మహేశ్వరాయ
మందారమాఖ్య బహుపుష్ప సుపూజితాయ
తస్మై మకారాయ నమశ్శివాయ ॥

3 శ్లో॥ శివాయ గౌరీవదనార విందాయ
సూర్యాయ దక్షాధ్వరనాశనాయ
శ్రీ నీలకంఠాయ వృషభ ధ్వజాయ
తస్మై శికారాయ నమశ్శివాయ ॥

4 శ్లో॥ వశిష్ఠ కుంభోద్భవ గౌతమార్య
మునీంద్ర దేవార్చిత శేఖరాయ
చంద్రార్క వైశ్వానర లోచనాయ
తస్మై వకారాయ నమశ్శివాయ ॥

5 శ్లో॥ యక్ష స్వరూపాయ జటాధరాయ
పినాక హస్తాయ సనాతనాయ
దివ్యాయ దేవాయ దిగంబరాయ
తస్మై యకారాయ నమశ్శివాయ ॥

6 శ్లో॥ శివపంచాక్షర స్తోత్రం యః పఠేత్ శివసన్నిధౌ
శివలోక మవాప్నోతి శివేన సహమోదతే ॥

"అన్ని రూపాలూ ఒకటేనన్న స్థాయి రావడం దైవత్వం"
"లింగ భేదం రూప భేదం స్పర్శ భేదం లేనివాడు సన్యాసి". —అమ్మ

....

INVOKING

THE BLESSINGS OF THE MOTHER OF ALL

AMMA JILLELAMUDI

FOR THE SUCCESSFUL COMPLETION OF HER PROJECT

Mrs. & Mr. Rear Admiral S. C. BINDRA (RTD.)

BUSINESS ADVISER IN INDIA
SAMBWANG GROUP (SINGAPORE)
P & A HAUZ KHAS ENCLAVE
NEW DELHI - 110 016

జయహో మాతా శ్రీ అనసూయా - రాజరాజేశ్వరి శ్రీ పరాత్పరి

కొండముది రామకృష్ణ

నామపారాయణ ప్రీతా అమ్మ

అమ్మ వద్దకు వచ్చేవారిలో అధిక భాగం, అమ్మను సర్వదేవతా స్వరూపిణిగ, అందులోనూ ముఖ్యంగా రాజరాజేశ్వరీ దేవిగా భావించి ఆరాధిస్తున్నారు. అందువల్లనే జిల్లెళ్ళమూడిలో ప్రత్యణువులోను అమ్మనామం ప్రతిధ్వనిస్తున్నది.

" జయహోమాతా శ్రీ అనసూయా
రాజ రాజేశ్వరి శ్రీ పరాత్పరి "

అమ్మ మధుర నామం ప్రతి నోటివెంట వెలువడుతూ ఆ వాతావరణాన్నీ ఆవరణాన్నీ పవిత్రంచేస్తూ పులకింప చేస్తుంది. ప్రతి గుండెలోను ఆ నామం పునశ్చరణమవుతూ శరీరంలోని అణువణువును చైతన్య తరంగితం చేస్తున్నది.

ఆ నామం ఎంతో శక్తివంతమయింది. ఆపదల్లోనున్న ఎందరికో ఎన్నో విధాల సహాయపడింది. ఆర్తుల నెందరినో ఆదుకుని కాపాడింది. ఎందరికో శుభాలనూ, సుఖాలను ప్రసాదించింది.

ఆ నామం కారుణ్యామృత వర్షిణి ! ఆపదుద్ధారిణి !
ఆ నామం గూఢగుల్ఫ ! ధ్యానించిన వారిని రక్షిస్తుంది.
ఆ నామం గాయత్రి ! పాడిన వారిని కాపాడుతుంది.
ఆ నామం మంత్రం! మననం చేసిన వారిని అనుగ్రహిస్తుంది.
ఆ నామం సర్వవ్యాధి! ప్రశమని! సర్వమృత్యు నివారిణి!
ఆ నామం సర్వమంగళ ! సర్వార్థప్రదాత్రి !
ఆ నామం పాపారణ్య దవానల ! దౌర్భాగ్య తూలవాతూల !
ఆ నామం భాగ్యాబ్ధి చంద్రిక ! అజ్ఞాన ధ్వాంత దీపిక !

అందుకే అందరూ ఆనామాన్ని ఆశ్రయిస్తున్నారు.

అమ్మ కూడ "నామికంటే నామమే బలమయింది. దాని నాశ్రయించడమే మంచిది" అంటున్నది. ఎప్పుడయినా, ఎవరి విషయంలోనయినా రూప నామాలలో, రూపం దేశ కాల బద్ధమయ్యుంటుంది - నామం దేశ కాలా పరిచ్ఛిన్నమై యుంటుంది. రూపదర్శనంతో శీఘ్రగతిన మనస్సుకు ఏకాగ్రత కుదరవచ్చును; నామ సంస్మరణ, లేక నామ సంకీర్తనంలో ఏకాగ్రత కలగడంలో కొంచెం విలంబన ఉండవచ్చును. గాని మొదటి ఏకాగ్రతలో ఒడుదుడుకులు కూడా సహజం! నామం వల్ల కలగే ఏకాగ్రత సుస్థిరంగానూ నిశ్చలంగానూ వుంటుంది! రూపనామాల్లో రూపాన్ని అర్చామూర్తిగా ఎన్నుకుంటే - అది విగ్రహం కానీ, రక్తమాంసాదుల తోడి సజీవ దేహం కానీ - మనకు భిన్నమయిన మరొక మూర్తి కావాలి. అది అన్ని వేళలా అందుబాటులో ఉండకపోవచ్చును. నామానికయితే ఆ యిబ్బంది లేదు. అందువల్లనే యీ కాలానికి, యీ జనానికి నామమే సులభ తరణోపాయమని శాస్త్రాలు చెబుతున్నాయి.

" జయహోమాతా శ్రీ అనసూయా
రాజ రాజేశ్వరి శ్రీ పరాత్పరి "

కనీసం రోజుకి ఉదయం వెయ్యి, మధ్యాహ్నం 500 సాయంత్రం వెయ్యి జపమయిన చేయాలి. 40 దినములు చేయకపోతే ప్రయోజనము ఉండదేమోననిపిస్తుంది. ప్రాథమిక దశలో మనం మనస్ఫూర్తిగా ఆ కాలాన్ని అందుకు వినియోగించగలిగితే తర్వాత తర్వాత, మన ప్రయత్నం ఏమి అవసరం ఉండదు. ఆ నామమే మనను పట్టుకుంటుంది. ఏ వేళలోను, ఏ స్థితిలోను ఏ అవస్థలోనూ మనను వదలిపెట్టదు. మనకు

మన ఉచ్ఛ్వాస నిశ్వాసాలు ఎంత సహజం అవుతాయో, యీనామము అంతే అవుతుంది! మన శరీరంలో భాగమవుతుంది! మన మనస్సులో భావమవుతుంది! మనజీవితానికే జీవమవుతుంది! మనకు మిత్రుడవుతుంది! సహచరుడవుతుంది! మనకు ఆచార్యుడవుతుంది! ఉప దేశికుడవుతుంది. మనకు దైవమే అవుతుంది! కైవల్య ధాత్రి అవుతుంది!

నామాన్ని సంస్మరించడం ఒక మార్గం
నామాన్ని సంకీర్తన చేయడం ఇంకొక మార్గం.

నామాన్ని ఉపాసించడం మరొక మార్గం. ఉపాసించడమంటే అభిధ్యానం చేయడం. ఆ నామాన్ని జపించడం. తాను అది కావడం కోసం తపించడం! జపించేటప్పుడు ఆనామం యొక్క అర్థాన్ని పూర్తిగా అవగాహన చేసుకోవాలి. ఆ అర్థాన్ని మనసంతా నింపుకోవాలి.

మనం అమ్మ నుండి జపానికి అనుమతి పొందిన నామం 1958లో "శ్యాం" అనే ఒక ముస్లిం సోదరుడు రూపొందించడం అద్భుతమైన విశేషం! అమ్మ జననానికి పూర్వం మన్నవలో కుర్తాళ స్వాములవారు "రాజరాజేశ్వరి" యంత్రాన్ని ప్రతిష్టించారు. అమ్మను అత్యధికులు శక్త్యవతారంగానే ఉపాసిస్తారు. అందువల్లనే అత్యంత పవిత్రమూ, అనంత శక్తి సమన్వితమూ, ఆపాత మధురమూ అయిన మంత్రంతో ఉన్న నాలుగు నామాల్లో మూడు లలితాదేవి నామాలు - ఒకటి యీనాడు ధరించిన శరీరనామం.

మొత్తం యిరవై ఒక్క అక్షరమే ఉండడంలో కూడ అమ్మ దృష్టి కనిపిస్తుంది. గాయిత్రి మంత్రంలో లాగ పంచ జ్ఞానేంద్రియాలు, పంచ కర్మేంద్రియాలు, పంచ భూతాలు, పంచతన్మాత్రలు మొత్తం యిరవై అయితే — యిక గాయత్రి మంత్రార్థంలో చెప్పిన మనోబుద్ధి చిత్త అహంకారలు నాలుగింటిని అమ్మ "మనస్సు" అనే ఒకటినే చేసిందేమో ననిపిస్తుంది. అందుకే యీ మంత్రంలో మొత్తం యిరవై ఒక అక్షర సముదాయమే భాసిస్తున్నది. ఈ మంత్రం గురించి ఆ ముస్లిం సోదరుడు ప్రవచించాడు "ఇందులో నా ప్రయోజనం ఏమిలేదు. నాకు అమ్మ వినిపించిన మంత్రం" అని.

ఆ మంత్రంలో కూర్చబడిన నామాల్లో కూడ మనకు అత్యద్భుతమయిన ఒక అనుక్రమణిక, ఒక రామణీయకత ద్యోతకమవుతాయి.

మొదటి నామం — మాత. మాత అంటే ఏ జీవికైనా శరీరాన్ని యిచ్చేది. దానికి ఆహార పానీయాలు అందించేది. అంటే శారీరక పోషణ చేసేది. ఎవరికైనా "శరీరమాద్యం ఖలు ధర్మ సాధనం" కనుక అందుకు ఆధారభూతమైన మాతకు, ప్రప్రథమ స్థానం లభించింది.

రెండవ నామం-అనసూయా. ఈ పేరుకు అర్థాన్ని అమ్మే వివరించింది! రాగద్వేషాసూయలను పారద్రోలేదే అనసూయ అట! మనిషికి పరమ శత్రువు అశాంతి. అశాంతికి బీజాలు రాగద్వేషాసూయలు! వీటిని రూపుమాపితేనే గాని, మనస్సు పవిత్రం కాదు. వికాసం పొందదు—అపుడు గానీ మనిషికి నిజమైన పురోగతి లేదు—అందుకే అమ్మ అది తన తత్వంగా అభివర్ణించుకొన్నది.

మరి, అమ్మ - నీరాగా, రాగమధనా, నిర్మదా, మదనాశినీ, నిర్మోహ, మోహనాశినీ, నిర్మమా, మమతా హంత్రీ, నిష్క్రోధా, క్రోధనాశినీ, నిర్లోభా, లోభనాశినీ.....కదా!

మూడవ నామం — రాజరాజేశ్వరి. అంటే యీ సర్వ ప్రపంచానికి అధికారిణి. అమ్మ శ్రీ మహారాజ్ఞి! శ్రీమత్ సింహాసనేశ్వరి! భువనేశ్వరి! సర్వలోకేశి! సర్వలోక వశంకరి, చతురంగబలేశ్వరి! మహా సామ్రాజ్యశాలిని! ఉద్దామ వైభవ! రాజపీఠ నివేశిత!

నిజాశ్రిత! సామ్రాజ్యదాయిని కదా! మనిషి కోరుకునే సర్వాధికారాలకూ, సర్వ సౌఖ్యాలకూ అధికారిణి అమ్మేనని యీ నామంలో జ్ఞాపకం చేసుకుందాము.

ఇక చివరి నామం _ పరాత్పరి. అంటే అన్నిటి కంటే పరమమైనది ఉత్కృష్టమైనది! ఇంతకంటే ఉత్తమ మయినది లేదు! ఇది సర్వవ్యాపక శక్తిని సూచిస్తూంది.

ఈ విధంగా సోపానక్రమంలో నాలుగు నామాలు చెప్పి _ ఆ అమ్మకు జయమగు గాక! అంటున్నాము. అందులో ప్రార్థన ఉన్నది! ఆకాంక్ష ఉన్నది!! ఆశీస్సున్నది!!!

ఆశీస్సు పలకడంతో ఉపాస్యదేవతకు ఉపాసకునికి అభేదస్థితి సూచిత మవుతున్నది! మరి నరనారాయణులూ, జనజనార్దనులూ, మానవ మాధవులూ ఒకరే కదా! తల్లి బిడ్డలకు మాత్రం అంతరమేమున్నది? 'ఆత్మావై పుత్ర నామాసి' కదా!

ఆ అమ్మకు జయమగు గాక! తల్లికి మంగళం అగు గాక! ఆ దేవికి సర్వశుభాలు చేకూరు గాక!!!

అమ్మ నామపారాయణ ప్రీత! నామపారాయణాభీష్టఫలద! ఒక్కసారి పిలిస్తేనే రాకుండా ఉండలేని జాలి గుండె కలది అమ్మ! 'అడక్కుండా అమ్మయినా పెట్టదు' అన్న నానుడిని "అడక్కుండా! పెట్టేదే అమ్మ" అని మార్చివేసిన వాత్సల్యామృత వర్షిణి అమ్మ! మనం నామపారాయణ చేస్తే, మనవద్దకు రాకుండా ఉంటుందా? ఉండగలుగుతుందా? "ఏ చీర అయినా నేను కట్టుకునే కంటే మీరు కట్టుకుంటేనే బాగుంటుంది" అనే అమ్మ, "మీరు తింటే నేను తిన్నట్లే!" ననే అమ్మా, తన సంపదను తన గుణాలను మనకు పంచియివ్వదూ?

అందుకే అవి కావాలంటే మనం అమ్మ నామ పారాయణ చేయాలి: అందరం చేస్తే....? అహర్నిశం చేస్తే? అమ్మ అహర్నిశం అంతటా సుప్రసన్నయై సాక్షాత్కరించదూ? అమ్మ ఉన్నచోటు - లేనిదే ముంటుందీ? యీ లోకమే బృందావనమైపోదూ? అంతటా పరమశాంతీ, ఆనందము వెల్లి విరియవూ?

నామ పారాయణమే అమ్మకు మహాప్రీతి! అమ్మకు ఆహ్వానగీతము. "ఇహపరము లనేవి రెండు లేవనీ, యిదంతా అదే" నని చెప్పిన జ్ఞాన జలధి అమ్మకు, యీ మహానామం ఘనస్వాగతం!

శ్రీ లింగాష్టకమ్

1 శ్లో॥ బ్రహ్మమురారి సురార్చిత లింగం। నిర్మలభాసిత శోభిత లింగం
జన్మజదుఃఖ వినాశక లింగం। తత్ప్రణమామి సదాశివ లింగం॥

2 శ్లో॥ దేవముని ప్రవరార్చిత లింగం। కామ దహన కరుణాకర లింగం
రావణ దర్ప వినాశన లింగం। తత్ప్రణమామి సదాశివ లింగం॥

3 శ్లో॥ సర్వ సుగంధ సులేపిత లింగం। బుద్ధి వివర్ధన కారణ లింగం
సిద్ధ సురాసుర మండిత లింగం। తత్ప్రణమామి సదాశివ లింగం॥

4 శ్లో॥ కనక మహామణిభూషిత లింగం। ఫణిపతి వేష్ఠిత శోభిత లింగం
దక్షసుయజ్ఞ వినాశక లింగం। తత్ప్రణమామి సదాశివ లింగం॥

5 శ్లో॥ కుంకుమ చందన లేపిత లింగం। పంకజ హారశోభిత లింగం
సంచిత పాప వినాశన లింగం। తత్ప్రణమామి సదాశివ లింగం॥

6 శ్లో॥ దేవగణార్చిత సేవిత లింగం। భావైర్భక్తిభి రేవచ లింగం
దినకర కోటి ప్రభాకర లింగం। తత్ప్రణమామి సదాశివ లింగం॥

7 శ్లో॥ అష్ఠ దళోపరివేష్ఠిత లింగం। సర్వ సముద్భవకారణ లింగం
అష్ఠ దరిద్ర వినాశన లింగం। తత్ప్రణమామి సదాశివ లింగం॥

8 శ్లో॥ సురగురు సురవర పూజిత లింగం। సురవన పుష్ప సదార్చిత లింగం
పరమ పరం పరమాత్మక లింగం। తత్ప్రణమామి సదాశివ లింగం॥

9 శ్లో॥ లింగాష్ఠక మిదం పుణ్యం। యఃపరేత్ శివసన్నిధౌ
శివలోక మవాప్నోతి। శివేన సహమోదతే॥

అంతా జీవమయం. నా దృష్టిలో జగమే లేదు

— అమ్మ

INVOKING

THE BLESSINGS OF THE MOTHER OF ALL

AMMA JILLELAMUDI

FOR THE SUCCESSFUL COMPLETION OF HER PROJECT

Commodore V. K. KAPOOR
YSM VSM (RTD)
GENERAL MANAGER
INDIAN EXPRESS
INDIAN EXPRESS BLDGS.
NEW DELHI

[ని] దర్శనాలు

-రామరాజు కృష్ణమూర్తి.

ప్రయత్నం లేకుండా మనస్సును గొప్ప ఆనందంతో నింపే విచిత్రానుభవాలు, అందులోను దైవ దర్శనాలు, అమ్మనే ఆ దైవంగా దర్శించడం వంటిది జిల్లెళ్ళమూడి యాత్రికులకు కోకొల్లలు.

చిన్న పాప-చూడడానికి మాత్రం-మనస్సు మిన్న. ఆ మనసే అన్ని మనసులకు మూలం-ఆ హృదయం మాతృత్వ మమతా పూర్ణం. అందుకనే అమ్మ అన్నది. "ఇది మమతల గర్భగుడి" అని. చిన్న పాపగా కనిపిస్తూ, ఆ రోజుల్లోనే ఎందరికో ఎన్నో (ని) దర్శనాలు దైవమే మోననే అనుమానం గొల్పుతూ.

అమ్మ కనక మనసెరిగి, మన మెరుగని మనసుని పలకరించి, సవరించి, ఆనందపరచి, తన మాతృత్వపు మురిపెం తీర్చుకోని, మనలో పసితనం నింపుతూ "నీవు బురద పూసుకున్నా అట్లానే ఒళ్ళోకి తీసుకుంటా" నంటుంది.

అమ్మ అతి చిన్న వయసులోనే అంకదాసుకి విచిత్రమైన అనుభవం యిచ్చింది. అతడు ఒక్కసారిగా ఈ సృష్టిని అంతనూ అవలోకించిన కొండలు, అడవులు, అంభోదులు, నదులు, నిధులు, మనుష్యులు, జంతువులు, పక్షులు, పురుగులు ఎన్నెన్నో అమ్మలో. అతని మనస్సులో కృష్ణుడు యశోదకు చూపిన దృశ్యం మెదలింది. కృష్ణుడు యశోదకు కాదు. దుర్యోధనాదులకు, అర్జునుడికికూడ చూపాడు-విశ్వరూపం. అమ్మ అంటుంది, "కృష్ణుడుకూడ విశ్వరూపం అంటూ ఈ సృష్టినేగా చూపించాడు". యశోదకు బిడ్డ అనే భావం మారలేదు. దుర్యోధనాదులలో ఏ మార్పురాలేదు – సంశయం తీరించి, జ్ఞానోదయమైంది అన్న అర్జునుడే మరోసారి చెప్పమని ఉత్తర గీతలో చెప్పించుకున్నాడు మరి!

అలాగే లక్ష్మణాచార్యుల వారిని-భూమి, ఆకాశం అంత నిండిన అమ్మ రూపంగని అర్జునుడన్నట్లు "అంతా నీవే, నీవేగా కనబడుతున్నావు భయము ఆనందమూ కలుగుతున్నది". అనే ఆయనే, "అమ్మ లోక జననీ! నృసింహస్వామి తల్లివా" అని మళ్ళీ "నీవు భవాతీతవు! ఎంత అర్ధమయినట్లు ఉంటావో అంతలోనే అందకుండా పోతావు" అంటారు.

అలాగే ఓ కుర్రవాడికి, తను సూది, దారం కొనుక్కునేటప్పుడు, డబ్బు యిచ్చిన వానికి – ఎటువైపు చూచిన అమ్మే–మనోమోహనం, అత్యంతానందకారకం, పరవశకరమై శరీరం పులకలు తొడిగి, నేలపై నిలువలేక శరీరం తేలిపోతుండగా, ఎటుచూచిన అమ్మే. ఆ దయ ఎటువంటిదో! మొదట అలౌకికమైన అనుభవంలోకిదించి దైవామా అనే భావం కల్గించి–!

చిదంబరరావుగార్ని తాతగారు తాతగారు అంటూ ఎన్నో విషయాలు వారితో చర్చిస్తు అలౌకికానుభవాలు అనేకంగా యిచ్చి, ఆధ్యాత్మికారణ్యం మొత్తంతిప్పి, దగ్గరుండి, భయం తొలగించి ఆనందము కలిగించినా వారి పరిస్థితి చిదంబర రహస్యంగా ఉండిపోయింది. పట్టుమని పది సంవత్సరాలుకూడ లేవు ఓనాడు యిప్పుడు అందరు ఎరిగిన అమ్మ రూపులో అంటే దాదాపు ఓ అర్ధ శతాబ్దం తాతగార్ని ముందుకు నెట్టింది. అంతే కాకుండా, ఏ కాలానివో చెప్పకుండా పేర్లు స్ఫురిస్తున్నవి.–బాలా త్రిపురసుందరి, కన్యాకుమారి, భ్రమరాంబ, కనకదుర్గ, జ్ఞానప్రసూన, శ్రీకృష్ణస్వామి, పసిగుడ్డు, వృద్ధుడుగా ఇంకా ఇంకా అనేకంగా కొన్ని గంటలు ఏవేవో లోకాల్లో విహరింపచేస్తూ, కాకపోతే ప్లీడరైన వారిని శంకరాచార్యులు, కనకదుర్గ, కృష్ణుడు పార్టీలా? ఓ సహనమూర్తి గుర్తించడానికి కుదరకపోతే, "సహజ సహనం" అనే అక్షరాలు దర్శనమిచ్చాయి. చివరకు అప్పటి

రూపులో అమ్మ కూడ కనిపించింది ఇంత జరిగినా, తర్వాత కొద్ది గంటలకే ఆయనే, ఎందుకో ఈ జరిగినదంతా నీ వలనే అనిపించటంలేదు-సహనశ్రీ అనే అక్షరాలు కనిపించాయి అంటారు. అమ్మ "మన అత్తయ్య" అనా అంటూ మాయలో పడ్డవారిని మార్గంకూడా తప్పిస్తు పోనిచ్చి పోనిచ్చి "నీవేనేమో" అనే శంకలోకి దించింది కాని ఆయనే ఓ ప్రక్క దైవమేమో అనే అనుమానం కలుగుతున్నా, దైవమే అనిపిస్తూ, మాయ తెరలు వేస్తున్నదనిపిస్తున్నా, ఇదమిత్థమని తేలని స్థితిలో ఇలా అంటారు. నాగుల చవితి సందర్భంగా "ఇది అద్భుతమైన సంఘటన అమ్మా! నన్నుకూడ అట్లా చేయరాదూ? ఆ రూపం యివ్వరాదూ? ఎవ్వరు దగ్గరికి రారు. ఎవరికీ అవసరం లేదు". అంటూ పాము జన్మ కోరుకుంటారు చిత్రం.

అలగే మరొకరికి - కొండలు, గుట్టలు, అడవులు తర్వాత వూళ్ళుదాటి పోగా పోగా ఓ ఊరు. ఇళ్ళు తీర్చి దిద్దిన రోడ్లు, ఇరువైపులా చెట్లు, జనప్రవాహం, గొప్ప అన్నపురాశి, ఉత్సవపు సందడి, ఇందులో మూడు తలల వాడు, చాలా పొట్టివాడు, సీతాలక్ష్మణ సహితుడైన రామచంద్రుడు, శ్రీకృష్ణుడు, రామకృష్ణ పరమహంస, చివరకు నిడుపైన నల్లనికురులు దువ్వుకుంటూ మంచంపై కూర్చుని అమ్మ కనిపిస్తే-దాదాపు రెండున్నర గంటలు-ఆనందం ఆశ్చర్యం ముంచెత్తగా. వెళ్ళి అమ్మతో అంటే "దానిదేమున్నదిరా అందులో విశేషమేముంది?" అంటూ తేల్చి వేసింది. కాని ఇంతకూ అతగానిలో ఏ విధమైన చెప్పుకోదగ్గ మార్పులేదు. కనక అమ్మ విమర్శలో వాస్తవంతోస్తోంది.

మరొకరు అమ్మను గురించి విని అమ్మ దైవత్వానికి ఏదైనా నిదర్శనం కనిపిస్తే వెళ్ళి అమ్మను దర్శించుకుందామనుకున్నారు. ఆయన ఆయన స్నేహితులొకరు "అమ్మ రాజరాజేశ్వరి అవతారం" అని చెప్పారు. పెద్ద ఉద్యోగి ఉండేది హైదరాబాదు ఆఫీసులో ఆయన స్థానంలో కూర్చుని ఉండగా సింహగర్జన వినిపించింది. తనకు ప్రక్కగా ఇదేమిటి అని చూస్తే పెద్ద సింహం, జూలూ, గొప్పగా, దర్పంగా నోరు తెరచి తల ఊపుతూ, గర్జిస్తూ-భీతావహులై గుండెదడ - చమటలు - పైగా వారు అదే పనిగా దర్శించడం. అది తనపై పడవచ్చు, కబళించవచ్చు అనిపిస్తోంది. అపుడు ఇక దిక్కుతోచక, అమ్మ యెడ భక్తి విశ్వాసాలు కలవారు, తనకు అమ్మను గూర్చి చెప్పినవారు, అదే ఆఫీసులో పనిచేస్తున్న వారూ, స్నేహితులు, వారు దగ్గరకు మెల్లగా వెళ్ళి దీనంగా భీతితో తన స్థితి చెప్పుకున్నారు. మొదట ఆయన చెప్పగా "ఈ అమ్మగార్లు" బాబాలు ఈ రోజుల్లో ఎక్కడబడితే అక్కడ_నాకు చెప్పకోయ్ అన్న వారి పరిస్థితి యిది-దీనికి ఆయన స్నేహితులు "సరిసరి అమ్మ వాహనం కనిపించిందన్నమాట. అమ్మ దయామయి, నీవు అదృష్టవంతుడివి, భయపడటమెందుకు, వెళ్ళి అమ్మ దర్శనం చేసుకురా" అని సలహా యివ్వడమే తరువాయి-ఎడతెగని నామస్మరణతో, ఎక్కడ ఏ స్థితిలో ఉన్నా వదలని సింహగర్జనతో జిల్లెళ్ళమూడి ఏడో మైలు అంటే యిప్పటి సింహద్వారం వద్దకు చేరాడు. స్వామి వారిని సింహం సాదరంగా ఓసారి గర్జనతో పలకరించి వదిలింది. వారు అమ్మ దర్శనం చేసుకొని పరిస్థితి వివరించి సంతుష్టాంతరంగులై యాత్రా జనతాలో పడ్డారు.

పైవి వారికే తప్ప అన్యులెవరికీ కనిపించలా_ అలా కాక తనకే కాక మరికొందరికీకూడ కనిపించటం-వా స్తవ స్థితిలోని వ్యవహారాన్ని నిర్వర్తించడం జరిగితే-మాధవరామశర్మగారి విషయంలోలాగా_వారు అమ్మను చూడకముందే ఒక రోజు పెద్దబొట్టు పెట్టుకొని ఓ తల్లి వారి గదిలో అడుగిడింది. వారు చూస్తూ ఉండిపోయారు. మరపునుంచి ఏదో స్ఫురణ తెములకొస్తున్నది. ఈ తల్లి ఎవరో పార్వతియో, లక్ష్మి, జగజ్జననో! ఆమె "నాయనా అలసిపోయాను కాసేపు పడుకుని వెళ్తాను" అంది మంచం వెయ్యబోతే చాప చాలని, దిండువేస్తే పడుకున్నది. శర్మగారు తెలియకుండానే "అమ్మా! అన్నం పెడాతాను తింటావా"? అన్నారు. "సరే" నన్నది. ఆయన వడ్డించడం, అమ్మ తినడం-ఈ కలిలో నాకు ఆకలి లేదన్న తల్లి. తర్వాత వారు "అమ్మా! కాసేపు విశ్రాంతి తీసుకోమ్మా" అంటే మరల కాసేపు విశ్రాంతి తీసుకుని లేచి "నాయనా" వెళ్ళివస్తా" నంటూ నిష్క్రమించింది. తర్వాత జిల్లెళమూడిలో అమ్మను దర్శించారు. ఇది కల కాదు.

అలాగే హైదారాబాదు నుంచి ఒక కుటుంబం అమ్మను దర్శించుకుని వెళ్ళటానికి అనుమతి తీసుకునే వేళ_ఎక్కువగా వచ్చేవారే_వారి పిల్లవాడు అమ్మను అడిగేడు. అమ్మా! ఎప్పుడైనా హైదరాబాదు రారాదా? "అని, అట్లాగే నాన్న" అంది. కొన్నాళ్ళకు ఆ పిల్లవాడు హైదరాబాదులో ఏదో చిన్న వస్తువు కొనేందుకు కొట్టుకు వెళ్ళి వస్తుండగా, అమ్మ కనపడి, ఆపి, "ఏరా! నాన్న! హైదరాబాదు రమన్నావుగా! వచ్చాను" అంటూ పలకరిస్తే కాసేపట్లో అమ్మను కనుల నిండా నింపుకుని, పరవశించి ఆనందిస్తే_"నాన్నగారి వాళ్ళకు చెప్పు నేను వచ్చి వెళ్ళేనని ఇక పోయిరా నాన్న" అని సాగనంపింది. అతగాడు నీరునిండిన కళ్ళతో తెమ్మన్న వస్తువుతోపాటు, యీ ఖబురూ తన తల్లిముందు పడేశాడు. ఇంటిల్లిపాదీ ఏమిటోగా అయారు-ఇదీ కల కాదు. ఐనా, ఏతానాతా మళ్ళీ ఏ రకమైన మార్పు, ఆధ్యాత్మికోన్నతీ కలగలా, కాగా_కలా_మెలకువా రెండు ఒకటే అయినయ్.

అందుకే మరి గుంటూరులో కొండయ్యకు కలలో కనిపించి "నాన్న కొబ్బరి బొండాం తీసుకురారా" అంటే, కల అనుకోకుండా తీసుకొని వెళ్తే, "ఏది తెచ్చావా అని, గ్లాసులోపోసి యివ్వమంది.

ఎర్ర చీర కొనుక్కుందామనుకుని, తిరిగి తిరిగి, తను కావాలను కొన్నది దొరక్క, అమ్మ దర్శనంకోసం వస్తే, అమ్మ ఆమెకు అదే రంగుచీరపెట్టి, చుబుకం చేతులలో పొదుపుకొని, చెంపలు నిమురుతూ లాలిస్తే-ఎవరు తనలో దాగిన కోర్కె-కల్గిన కోర్కె కలగా మిగిలింది. నిజమైంది, ఆమె ఆనందం, ఆశ్చర్యం ముంచెత్త, "అమ్మ! ఇటువంటి చీర కొందామని, నీకిద్దామని కావాలని తిరిగి తిరిగి నిరాశ చేసుకొన్న_నీవే ఈ చీర నాకిచ్చావు" అంటూ ఆనందంతో బావురు మన్నది. ఇలా లోపల కలలా దాగింది సైతం_

ఫోటో కాకుండా, ఒకరికి అమ్మ బులాకీ పెట్టుకుని కనిపించింది. అంతవరకు జిల్లెళ్ళమూడి రాని ఆమె బయల్దేరి వచ్చింది_బులాకీ లేకుండా కూర్చున్న అమ్మనుచూచి తృప్తి కలగలా, ఏదో వెలితి. అసంతృప్తి అమ్మనుచూచి మొహం త్రిప్పుకుంది. ఇంతలో అమ్మ లేచి లోనికి వెళ్ళింది. అమ్మ ఇప్పుడే వస్తుంది. కూర్చోని ఉండండని చెప్పేరు. తిరిగి నెమ్మది నడకన బులాకితో అమ్మ వచ్చింది. ఆమె నయనాల ఆనంద భాష్పాలు, నీవు యిలానే కనిపించావమ్మా నా కలలో అంటూ-ఎందుకో తెలియకుండా ఏడుపు-కల్గింది.

అమ్మ అనేక మందికి వారి వారి యిష్టదైవంగా దర్శనమిచ్చింది. రామభక్తుడొకరికి రాముడుగా దర్శనమిస్తే-రాముడు యిక్కడ యీ కరణంగారి భార్యగా ఉన్నాడేమిటని మొత్తుకున్నాడు.

"ఇక్కడకు రావడమే యోగం. జిల్లెళ్ళమూడి రావడం వృధాపోదు" అని అమ్మ అననే అన్నది కదా!

"వాస్తవముగా నీవే జగన్మయివి నీవు తక్క ఎక్కడను ఏమియు లేదు."

దేవీ పంచరత్నములు

1 శ్లో॥ ప్రాతస్స్మరామి లలితా వదనారవిందమ్
బింబాధరమ్ పృధుల మౌక్తిక శోభినాసమ్।
ఆకర్ణ దీర్ఘ నయనం మణిమండలాఢ్యమ్
మందస్మితమ్ మృగమదోజ్జ్వల ఫాలదేశమ్॥

2 శ్లో॥ ప్రాతర్భజామి లలితా భుజకల్పవల్లీమ్
రత్నాంగుళీయ లసదంగుళి పల్లవాఢ్యామ్।
మాణిక్య హేమ వలయాంగద శోభమానామ్
పుండ్రేక్షు చాపకుసుమేషు సృణీన్ దధానామ్॥

3 శ్లో॥ ప్రాతర్నమామి లలితా చరణార విందమ్
భక్తేష్ట దాననిరతం భవసింధు పోతమ్।
పద్మాసనాది సురనాయక పూజనీయమ్
పద్మాంకుశధ్వజ సుదర్శన లాంఛనాఢ్యామ్॥

4 శ్లో॥ ప్రాతస్తువే పరశివాం లలితాం భవానీమ్
త్రయ్యంతవేద్య విభవాం కరుణానవద్యామ్।
విశ్వస్య సృష్టి విలయ స్థితిహేతు భూతామ్
విద్యేశ్వరీం నిగమ వాఙ్మన సాతిదూరామ్॥

5 శ్లో॥ ప్రాతర్వదామి లలితే తవ పుణ్యనామ
కామేశ్వరీతి కమలేతి మహేశ్వరీతి।
శ్రీశాంభవీతి జగతాం జననీ పరేతి
వాగ్దేవతేతి వచసా త్రిపురేశ్వరీతి॥

6 శ్లో॥ యశ్లోక పంచక మిదం లలితాంబికాయా
సౌభాగ్యదం సులలితం పఠతి ప్రభాతే।
తస్మైదదాతి లలితా ఝుటితి ప్రసన్నా
విద్యాంశ్రియం విమలసౌఖ్య మనంతకీర్తిమ్॥

ఇతి

శ్రీ మత్ శంకరాచార్య విరచితమ్.

....

INVOKING

THE BLESSINGS OF
THE MOTHER OF ALL

AMMA
JILLELAMUDI

FOR THE SUCCESSFUL
COMPLETION
OF HER PROJECT

Mrs. & Mr. Commodore G. S. SODHI
(RTD)

DIRECTOR
B. L. AGARWALL & SONS (P) LTD.
ARAMBHADA-MITHAPUR (GUJARAT)
Pin 361 345.

హైమాలయం.................
దక్షిణామూర్తి తత్త్వానికి నిలయం
అద్వైత సిద్ధికి ఆలవాలం.

A. V. R. సుబ్రహ్మణ్యం.

హైమాలయం ....
అది చల్లని దేవాలయం మాత్రమే కాదు,
అక్కడ వున్నది దక్షిణామూర్తి తత్త్వం.!
అక్కడ లభించేవి వరాలు మాత్రమే కాదు,
అక్కడ సిద్ధించేవి కోరికలు మాత్రమే కాదు,
మానవ లోకంలోనే .... ఎప్పుడు, ఎక్కడా
ఊహకు కూడ అందని
దేవ్యాలయం అది!
జ్ఞాన సర్వస్వం అది!!
కారుణ్యానికి ప్రతిరూపం!!!
ప్రశాంతికి మూలం,
అద్వైత సిధ్ధికి ఆలవాలం,
దక్షిణామూర్తి తత్త్వానికి నిలయం,
దక్షిణ దిక్కుకు అభిముఖంగా ఉండే దైవం దక్షిణామూర్తి!
మృత్యువు దక్షిణ దిశలో ఉంటుంది: కావున
అమృతత్వాన్ని అనుగ్రహించేది దక్షిణామూర్తి!
సకలమూ తానుగా ఎరిగిన ఆనందమయ స్థితిలో ఉన్న
శివుడే దక్షిణామూర్తి!!
గురువుగా ఆవిర్భవించిన శివుడే దక్షిణామూర్తి!
ఆత్మకంటె భిన్నమైనదేదీ లేదనేదే వారి బోధన!
పూర్ణత్వమే తాను! తనలోనే సకలమూను!!
తాను కానిది ఏది లేనప్పుడు
గురువు ఎవ్వరు?
శిష్యుడు ఎవ్వరు?
తాను ఎవరికి ఏమి ఎట్లా బోధించాలి?
"మౌన వ్యాఖ్యా ప్రకటిత పరబ్రహ్మ తత్త్వం"
మౌనము ద్వారానే తత్త్వాన్ని బోధిస్తారు!

అవాఙ్మానస గోచరతత్త్వాన్ని
ఈ మనస్సుతో గుర్తించలేము!
ఈ కళ్ళతో చూడలేము! కాబట్టి
ప్రశాంతియే సర్వమూ,
ఆత్మశక్తి అదే!
జీవ నిర్జీవ పదార్థ రూపాత్మక యావత్ జగత్తుకి ఆధారము తనే!
జీవుల స్థితినీ, వృద్ధినీ ఆశీర్వదించే దేవతలను సృష్టించినది తనే!!
బొటనవ్రేలు పరమాత్మకి
చూపుడువ్రేలు జీవాత్మకి సంకేతం!
వ్రేళ్ళ చివరలు కలుపుతూ,
జీవాత్మ, పరమాత్మ ఒకటే ననే చిన్ముద్రని వహించేది తనే!
అనుభవానికే అద్వైతసిద్ధి అంటారు:
ఇదే ఆత్మ సాక్షాత్కారం!
శాంతి, శక్తి కలయికే జీవితం; కనుక నే సాంబశివుని
(శివం + శక్తి)గా దర్శనం ఇస్తారు శ్రీ దక్షిణామూర్తి!
ఆ మూర్తిని దర్శించాలంటే............
ఆ తత్త్వాన్ని అవలోకించాలంటే............మనం
కానలలోకి పోనక్కరలేదు,
కంద మూలాలు తిననక్కరలేదు,
అంధకార బంధురమైన కందరాలలో
కఠిన పాషాణాలమధ్య, క్రూరమృగాలమధ్య
తలక్రిందులు కానక్కరలేదు!
"మాయాశక్తి విలాసకల్పిత మహా వ్యామోహ సంహారానికి"
ఎవరిని నాశ్రయించాలి;
ఏమి చేయాలి? అనే ప్రశ్నని
దిక్కుతోచక, అనంత శూన్యంలోకి విసిరేసి,
సమాధానం కోసం
కన్నులు కాయలు కాచేదాకా,
కళ్ళు రాళ్ళుగా మారేదాకా,
పడిగాపులు పడనక్కరలేదు!
ప్రాణాపాయం పడనవసరంలేదు,
జటా వల్కలాలు ధరించనక్కరలేదు.
మమకార బంధాల్ని త్రెంచుకుని,
సర్వసంగ పరిత్యాగం చెయ్యనవసరంలేదు!
యోగాభ్యాసంతో తిప్పలు పడనవసరంలేదు,
యమ నియమాలను ఆచరించ నక్కరలేదు,
భగవద్గీతతో పనిలేదు,
భగవంతుడు వ్రాసిన గీతతో నిమిత్తములేదు;

శంకర భాష్యాన్ని తలకెక్కించుకోనక్కరలేదు,
వ్యాస భాగవతాన్ని బట్టీ వేయనవసరంలేదు.
దేవదానవులతో ఏకమై
క్షీరసాగరాన్ని మథించ నక్కరలేదు.
బాపట్లరో రైలు దిగి,
ఏడవ మైలుదగ్గర బస్సు దిగు,
ఏడు జన్మల శని వదలి పోతుంది.
జిల్లెళ్ళమూడి నడిచిరా
అందరింట్లో ....అన్నపూర్ణాలయంలో............
అనురాగమయి అమ్మ ప్రసాదం తీసుకో!
మేడ మెట్లు ఎక్కి పైకిమాత్రం పోవద్దు-
అక్కడ వాత్సల్య జలధి అమ్మ వున్నది-
అనురాగ తరంగాలలో తడిసి ముద్దవుతావు.
ఉక్కిరి బిక్కిరి అవుతావు,
ఆ వేగోధృతిలో వాత్సల్యసాగర గర్భంలోకి
కొట్టుకుని పొతావు!
వివశు డవుతావు!
నీ అస్థిత్వాన్ని, వ్యక్తిత్వాన్ని కోల్పోతావు,
కాబట్టి............
నేరుగా, నేర్పుగా హైమాలయానికి రా,
ఆ సమంతాల్లయం..........ఆలయం;
నీ మనస్సుని హైమమ్మ పావన పదసీమలో
లీనం చెయ్యి,
"నేను" అనేది పోతుంది,
అనంతమైన "నేను" మిగులుతుంది:
మృణ్మయంలో చిన్మయాన్ని
ప్రళయంలో ప్రణవాన్ని,
అగ్ని పర్వతంలో మేరు పర్వతాన్ని,
పదార్థంలో పరమార్థాన్ని,
దర్శించవచ్చు;
బంధహేతువులైన రాగద్వేషాల్ని;
(మన) మానవ పరిమితుల్ని త్యజించి,
అనంత చైతన్యమయ
స్వరూప సందర్శనం చేయవచ్చు!

అన్ని "నీవు"గా గుర్తించవచ్చు,
మాధవత్వాన్ని పొందవచ్చు,
అనితర సాధ్యమైన
అద్వైత స్థితిని సాధించవచ్చు;
జగన్నాటక సూత్రధారియొక్క
లీలను అవలీలగా తెలుసుకోవచ్చు.
"హైమ" అంటే 'high' "మా" "పెద్దతల్లి"...............
వరద హస్తంతో చిన్ముద్రని వహించే కల్పవల్లి!
అద్వైత సిద్ధి ప్రదాయిని!
స్వయం ప్రకాశమాన మూర్తి!
నిఖిలలోక శరణ్య!
కరుణారస సింధువు!
ఆత్మబంధువు!
కనుక నే.....................
హైమాలయం
దక్షిణామూర్తితత్త్వానికి నిలయం
అద్వైత సిద్ధికి ఆలవాలం - అని అంటాను.

INVOKING

THE BLESSINGS OF THE MOTHER OF ALL

AMMA
JILLELAMUDI

FOR THE SUCCESSFUL
COMPLETION
OF HER PROJECT

POLINENI ASSOCIATES
CHARTERED ACCOUNTANTS

Shri D. L. S. V. RAMBABU, B.Com., A.C.A.
CHARTERED ACCOUNTANT

15-13-3, BHAVANI NILAYAM
KRISHNA NAGAR

అం ఆ

రాచర్ల లక్ష్మీనారాయణ

-: విశ్వగర్భ :-

"లలితా" సహస్రనామావళిలో అమ్మను గురించి చెప్తారు.

"విశ్వగర్భ, స్వర్ణగర్భ, వరద, వాగధీశ్వరి" అని.

ఒకరోజు నేను "అమ్మ" దగ్గరకు చేరే సమయానికి "అమ్మ" మంచముమీద శయనించి యున్నది. అమ్మకు నమస్కరించి కూర్చోగానే, నడుము రాయరా అని అమ్మ ఆదేశించింది. అమ్మ వత్తిగిలి, తలక్రింద తన ఎడమచేయి పెట్టుకొని నా వైపు తిరిగి కనులు మూసుకొని పడుకొని ఉన్నది.

నేను అమ్మ నడుము రాస్తూ అమ్మ ముఖమువైపు చూస్తూ ఉన్నాను. అమ్మ ప్రశాంతంగా నిర్వికారంగా శయనించి ఉండటంవల్లనేమో నాకు రంగనాయక స్వామి స్ఫురణకు వచ్చాడు. అమ్మ ముఖమువైపు చూస్తూ మనస్సులో "లలిత" పారాయణ మననం చేసుకుంటూ అమ్మ నడుము రాస్తూ కూర్చున్నాను.

అంతలో "అమ్మ" వెల్లికిలా తిరిగి తన పొట్టను కుడిచేత్తో ప్రేమగా, ఆప్యాయంగా రాచుకుంటున్నది. అమ్మ పొట్ట గుండ్రంగా, అమ్మ శరీరానికన్నా ఎత్తుగా భూగోళ ఆకారంవలె ఉన్నది. అదిచూస్తూ వుంటే నాకు "లలిత" నామావళిలోని "విశ్వగర్భ, స్వర్ణగర్భ నామాలు గుర్తుకువచ్చి మనస్సులో నవ్వుకున్నాను. కనులుమూసుకొనివున్న ''అమ్మ" కనులు తెరిచి నా వైపుచూచి, "నా పొట్టచూస్తే నీకు ఏమనిపించింది నాన్నా" అని ప్రశ్నించింది. మనస్సులో వున్న భావాన్ని చెప్పటం ఇష్టంలేక, ఏముందమ్మా నీకు గ్యాసు (Gas) వల్ల పొట్టలో అసౌఖ్యంగా ఉండి పొట్ట రాచుకుంటున్నావు అని అనుకున్నాను.

"అమ్మ నవ్వి, అబద్ధము చెపుతున్నావు, నా పొట్ట భూగోళ ఆకారంగా ఉందని అనిపించలేదు? అని అడిగింది. నేను నవ్వి నాకు అదే అనిపించింది గాని, అయినా నీవు ఏమంటావేమో అని అల్లా అన్నానమ్మ అని అన్నాను.

"అనటానికి ఏముంది నాన్నా మీరంతా నా పొట్ట విడిచి నా ఒడి విడిచి వేరుగా వుంటేగా అందరూ, అన్ని, ఇందులో వేగా! నాన్నా".

నిజమే మరి, విశ్వమే తానయినపుడు, ఈ గోళాలు, ఈ నక్షత్ర మండలాలు అన్నీ అందులోని భాగాలే! ఆ గర్భములోని భాగాలే, అందుకనే అమ్మ "విశ్వ జనని" అయి "విశ్వగర్భా" అని స్తోత్రం చేయించుకుంటున్నది.

మనం "అమ్మ" ను ఈ కనబడే పరిమితమయిన శరీరంగానే చూస్తున్నాము. గనుక అమ్మ మనకు పరిమితంగానే కనబడుతున్నది.

శ్రీ చిదంబరరావు గారి(అమ్మతాతగారు)కి అమ్మ కొంచెముసేపు చిన్నపిల్లవలె కనబడి ముద్దులు మూట

కడుతుంటే అంతలోనే అదృశ్యమయిపోతుంది. ఏమి అమ్మ అదృశ్యం అయినావు అని అంటే అమ్మ అంటుంది.

"అదే నీకు సాదృశ్యం" అని తన రూపం కనబడకుండా స్వరము మాత్రమే వినబడేటట్లు చేస్తుంది, కారణం తాతగారు ఒక రోజు అడుగుతారు, నీ రూపం చూపి తెరవేయవమ్మ అని అందుకే ఈ సాదృశ్యం. ఆ దృశ్యంలోనుండి అమ్మ రూపం లేకుండా అమ్మ మాట మాత్రమే వారికి వినబడుతుంది.

"రూపం లేంది రూపం వచ్చింది.-వచ్చిన రూపం పోయింది - నా రూపం చూపమని అడిగారు. రూపం వున్నది కనుక, రూపం లేకుండా పోవడం అంటూ వచ్చింది. రూపం లేదు కనుక ఈ రూపం (పరిమితమయిన) వచ్చింది. లేని రూపం "నిర్గుణం" ఈ ఉన్న రూపం "సగుణం" అది "నిర్వికారం"; ఇది "సాకారం" నిర్వికారానికి రూపం వున్నది, సాకారానికి ఉన్నది. ఉన్న దేదో ఉన్నది, ఈ ఉన్న దే అది. ఆ "అదె" "నేను" అని వివరించింది.

అందుకే "అమ్మ" అంటుంది. నా గర్భతీపి సర్వత్రా వుంది మీ గర్భతీపి పరిమితంగా వుంది. కారణం అమ్మ విశ్వగర్భకనుక.

దుర్యోధనుడు శ్రీకృష్ణుడిని, మనం అమ్మను చూచినట్లే పరిమితంగానే చూస్తాడు. అందుకే అయనని కట్టివేయాలని ప్రయత్నిస్తాడు. అయన "విశ్వనాధుడని, విశ్వేశ్వరుడని, యోగేశ్వరుడని గుర్తించడు. ఆ పరిమితమయిన శరీరాన్ని, రాయబారి అని, ద్వారకావాసి మాత్రమే అని భావిస్తాడు. కాని భీష్ముడులాగా మనమూ అమ్మను చూడగలిగితే అమ్మ "విశ్వగర్భ" అని అర్థమవుతుంది.

శ్రీకృష్ణుడు భీష్ముడిని చంపుతానని రథముమీద నుండి క్రిందకు వురికివ విధం ఆయనకు ఎట్లా కనబడిందంటే

కుప్పించి యెగసిన కుండలంబుల కాంతి
గగన భాగంబెల్ల గప్పికొనగ
ఉరికిన నోర్వక ఉదరంబులోనున్న
జగముల వ్రేగున జగతికదల"

అపుడు ఆ యోగీశ్వరుడు భీష్ముడికి ఆరు అడుగుల మనిషిగా కనబడలేదు, అంతటా వ్యాపించియున్న కాంతి (శక్తి) లో ఉండి ఈ కనబడే జగాలు, ఆయన దూకిన దూకుకి ఆయన ఉదరంలో ఉన్న జగములుగా, అవి కదలి పోతున్నట్లుగా దర్శిస్తాడు. దీనినే మన వేదాంతులు "లోచూపు" అంటారు. అందుకే అమ్మ అంటుంది "లోచూపు అంటే'' వున్నది, వున్నట్లుగా చూడడం.

అమ్మ విశ్వగర్భ కనుకనే ఎక్కడ ఏమివున్నా, ఏమి జరిగినా 'తనే' భరిస్తూ, 'తను' కానిదంటూ, 'తనది' లేనిదంటూ, ఈ సృష్టిలో ఇంకొకటిగా ఏమి లేదు నాన్నా అని విడమరిచి చెప్పింది.

ఒక రోజు అమ్మకు ఒక సోదరునిద్వారా మందు అని చెప్పి, అయినవాళ్ళు, అమ్మ త్రాగే నిమిత్తం విషం పంపారు. ఆ సోదరునికి అనుమానం కలిగి దారిలో క్రింద పోస్తాడు. ఆ సోదరుడు అమ్మ దరిచేరగానే అడిగింది. మందు ఏదిరా? అని. పారపోశాను అని అంటాడు. అమ్మ చిరునవ్వుతో అతనివైపుచూచి, నీవు నేలపాలు చేసినంతమాత్రాన, దాని లక్షణం, వారి ఆలోచన ఎక్కడికి పోతవిరా అని అన్నది. అంతే అమ్మకు, వాంతులు, విరోచినాలు, విషం త్రాగితే వచ్చే లక్షణాలు అమ్మ తన శరీరం మీద అనుభవించింది. కారణం! ఈ భూగోళం అమ్మ గర్భములోని భాగమే, ఆ విషంపడ్డ నేరలోవున్న ఎన్నో జీవరాశులు పడాల్సిన యాతన అమ్మ శరీరం పడ్డది.

1962లో పాల డబ్బా అయిపోయిన సంగతి ముందుగా కమల నాకు చెప్పనందువల్ల కోపంవచ్చి ఖాళీ పాలడబ్బా నేలకేసి కొట్టాను. ఆ సంగతి అమ్మకుచేరి అమ్మ అడిగింది. ఆ దెబ్బ ఎవరికి తగిలిందిరా తని. అమ్మ భూదేవి అని భావన కలిగి సమర్థించుకుండే ప్రయత్నంలో, బండలు వున్నవి అమ్మా అని అన్నాను. అమ్మ వెంటనే అవి ఎక్కడినుండి వచ్చినవి అని ప్రశ్నించింది. నిజమే అవీ భూమినుండే! అంతే, నోరు తెరువలేక పోయాను. బండలు భూమినుండి, భూమి అమ్మనుండి అంటే బండలూ అమ్మనుండే, తలవంచక తప్పలేదు.

జిల్లెళ్ళ మూడిలో, కొత్తగా గృహ ప్రవేశము అయిన పల్లెపట్టు శాస్త్రిగారింటిలో అమ్మ వున్నది. ఇంటి వెనుక ఆవరణలో సాయంత్రం అమ్మ ముందు అందరము ఆసీనులము అయి కబుర్లలో వున్నాము. అంతలో వీరాస్వామిగారు నందిపాడునుండి వచ్చి అందరికి వెనుకగా కూర్చున్నారు. వారు అమ్మ సన్నిధికి చాలా తరుచుగా వస్తూ వుండేవారు అమ్మ అంటే అపారమైన విశ్వాసము.

వీరాస్వామిగారు దూరంనుండే అమ్మకు నమస్కరించి ఆశీనులు అయినారు. అమ్మ వారివైపు ఆప్యాయంగాచూచి "నన్ను చూశావుగా! నాన్న తృప్తిగా వుందిగా! పోయి అన్నం తినిరా" అని జాలిగా అన్నది. అపుడు సాయంత్రం 4 గం॥ అవుతుంది. అమ్మ జాలిగా, ఆప్యాయంగా వారివంక చూస్తూ మజ్జిగ అయినా తాగు నాన్న! ఉదయం నుండి ఏమి తీసుకోలేదుగా! అని మజ్జిగ తెప్పించి ఇప్పించింది. దగ్గరకు రమ్మని పిలిచింది. వారు కదలలేదు, తలవంచుకొని ఏదో తెలియని బాధ పడుతున్నారు. వారిని నేను ఎపుడూ అంత విచారంగా చూడలేదు.

ఆయన ఏదో బాధపడుతున్నాడమ్మా అని అమ్మతో అన్నాను. "అమ్మ" చిరునవ్వు నవ్వుతూ హాస్యంగా వాడినే అడుగు అని పురికొల్పింది. వారిని ఎంత అడిగినా తలవంచుకున్నారే గాని జవాబు ఇవ్వలేదు.

అమ్మ అందుకొని తనే చెప్పటం ఆరంభించింది.

"నన్ను (తనని-అమ్మ) గురించి ఏమిటో విన్నాడురా! తను నమ్మకపోయినా అందరూ వచ్చి అడగటం వల్ల తట్టుకోలేక "నిజమా" అని తెలుసుకోవటానికి ఇక్కడకు వచ్చాడు. తీరా నన్ను చూచి తను ఎట్లా నమ్మి వచ్చానా అని భాదపడుతున్నాడు: అంతెగా నాన్నా" అని అమ్మ నవ్వుతూ వారిని ప్రశ్నించింది.

అందరూ శ్రద్ధగా వింటూ అమ్మను చూస్తున్నారు. మళ్ళి ప్రారంభించింది. "అసలు జరిగింది ఏమిటంటే ఈ రోజు ఉదయం బాపట్ల Bus Stand లో నన్ను (అమ్మని) గురించి ఒక దుమారం లేవతీశారు. అమ్మ దొంగ నోట్లు అచ్చు వేయిస్తున్నదని, తన పీఠం క్రింద యంత్రం దొరికిందని, అమ్మను Arrest చేసి 10 గం॥కు బాపట్లకు జీపులో తీసుకు వెళ్ళారని, ఈ రూమరు [Rumour] బాపట్ల Bus Stand లో చెప్పుకుంటున్నారని నందిపాడువాళ్ళు విని వీరాస్వామి దగ్గరకు వచ్చి అడగటం మొదలు పెట్టారు. ముందు తనూ తిరస్కరించాడు వాదించాడు కోపగించుకున్నాడు అయినా, బాపట్లనుండి నందిపాడు వచ్చిన ప్రతి బస్సులోను ఎవరో ఒకరు ఆ మాట నిజమేనని అమ్మని బాపట్ల Police Station లో ఉంచారని పిలపలు పలవులు కలిపి చెప్పేటప్పటికి ఇంటికి పోలేక, భోజనం చేయక దుకాణం నుండి ఇక్కడకు చేరాడు. అదీ విషయం, ఏం నాన్నా! అంతేనా" అని చిద్విలాసంగా నవ్వుతూ అడిగింది.

ఆశ్చర్యపోవటం మా వంతు అయింది. ఉదయం నుండి గృహప్రవేశం సంరంభసంబరంలో అందరం అమ్మతో వున్నాము. బాపట్లలో ఈ నాటకం ఎంతటి మాయ రూపిణి తనని గురించి—దూషణ భూషణాలు ఎక్కడ, ఎవరు, ఏమిఅనుకుంటూవున్నా వింటూ చూస్తూ, మాతో జిల్లెళ్ళమూడిలో వుంటూ మమ్మల్ని ఆనందింపచేస్తూ వుంది అంటే ఎంతటి మహత్తరమయిన మాయా శక్తి అమ్మని నమ్మిన మాకు తన సన్నిధిలో వుంచుకొని మమ్మల్ని ఆనందింపచేస్తే; అమ్మ అంటే నమ్మకము లేనివారిచే ఇటువంటి అబద్ధపు పుకారులు లేవతీయించి తనని నమ్మనివారినికూడా ఆనందింపచేయించింది.

అమ్మ తన 8వ సం॥లోనే సీతాయమ్మగారితో వాదనకి దిగితే, మరిడమ్మ తాతమ్మ "అమ్మ"తో నీవెందుకమ్మా ఆమెతో, అసలే కోపిష్టి అని అంటే అమ్మ నవ్వుతూ

"నాతో నేనే ఆడుకుంటున్నాను తాతమ్మా" అని ప్రకటించింది. అందుకనే అమ్మ తనలోనే, తనతోనే, తనే ఆడుకుంటుంది అని, మనకూ అర్ధమవటానికే ఈ నాటకం!

నెల్లూరునుండి ఒక ప్రాంతీయ పత్రికలో అమ్మని గురించి అవాకులు, చవాకులు వ్రాస్తే, కొందరు సోదరులు సలహా ఇచ్చారు. వాడిమీద పరువునష్టం దావా వేయవచ్చు అని. అందుకు అమ్మ నవ్వి "ఎందుకు నాన్న ఈ రూపంగానయినా వాడి పేపరు మరిన్ని కాపీలు అమ్ముడుపోయి నాలుగు డబ్బులు చేసుకుంటాడు అని" అయినా మీరు "మాతృశ్రీ" పత్రిక పెట్టి నన్ను గురించి ఎంతమందికి తెలియపరచ గలుగుతున్నారు, మీరు చేయలేనిపని వాడు చేయగలిగాడు, ఈ రూపేణా అయినా వాడు నన్ను గురించి ఎంతోమందికి ఒక "అమ్మ" అంటూ ఇక్కడ వున్నది అని తెలియపరిచాడు అని హాయిగా నవ్వి, వాడు అట్లా నన్ను పూజిస్తున్నాడు అని సరిపెట్టింది.

నిజమే మరి ప్రహ్లాదుడు భక్తితో "విష్ణువు" ని (సర్వవ్యాపకుడు) మరిచిపోలేకపోతే, హిరణ్యకశిపుడు కసితో మరువలేకపోతాడు. దారులు వేరయినా సర్వకాల సర్వావస్థలయందు ఇద్దరూ మరువలేకపోతారు.

మనమూ చేస్తున్నది అదే. "అమ్మ" ను అమ్మ యొక్క శరీరానికి, జిల్లెళ్ళమూడికి పరిమితంచేసి ఆ అనంతమయిన శక్తిని గుర్తించలేక పోతున్నాము. అందుకె అమ్మ మనలను "లలిత" లోకి దించింది, కారణం ఆ అనిర్వచనీయమైన అనంతశక్తి నిర్వచనాలతో, పరిమితమయిన రూపంలో మనం తెలుసుకోగలందుకు, వచ్చింది. అనంతమయినశక్తి అంతటా వ్యాపించి యుంది. అందులోనుండే ఈ కనబడే జగత్తు వచ్చింది, అయినా ఆ అనంతశక్తి తగ్గలేదు అందుకే అమ్మ విశ్వజనని అయి విశ్వ గర్భ అయింది.

ఆ అనంత శక్తి "వరద" అయి వరదాయిని అయి ఈ విశ్వాంతరాళాన్ని సర్వదా కాపాడుతూ వుంది. గ్రహాలు క్రిందపడకుండా వాటి వాటి కక్షల్లో తిరుగుతూ రెండవదానికి "ఢీ" కొనకుండా నడుపుతున్నది. అందుకే అమ్మ అంటుంది ఈ సృష్టికి పరిణామమే గాని నాశము లేదు అని అందుకే అమ్మను "విశ్వభ్రమణకారిణి" అని లలితా సహస్రనామాల్లో వర్ణించారు.

ఈ సృష్టి అంతా అమ్మ సంకల్పమాత్రం చేతనే నడుస్తున్నది. అందుకే అమ్మ "వాగధీశ్వరి" కూడా అయింది. అమ్మను గురించి చెప్పడానికి వాక్కుకు శక్తి లేదు.

కారణం _ వాక్కుకు మూలం _ శబ్దం; శబ్దానికి మూలం_భావం; భావానికి మూలం-ప్రేరణ. భావాలు-స్పందన-ప్రేరణవల్లనే కలుగును అని అంటాం! అమ్మ. "ఆ ప్రేరణే భగవంతుడు" అని కూడా అంటుంది.

'సూర్యుని' చుట్టూ 'భూమి' తిరుగుతూ ఉంది, భూమిచుట్టూ చంద్రుడు తిరుగుతున్నాడు. ఆదిత్యునిలోని తేజస్సును గ్రహించటానికి అన్ని గ్రహాలు ఆయన చుట్టూ తిరుగుతూనే వున్నవి. ఆ సూర్యునిలోని తేజస్సే పరమాత్మ! ఆ సూర్యగోళము రూపంలో పరిమితంగా వున్నా దాని శక్తి అనంతము. అందుకే తేజస్సుకు, బలానికి, ఆరోగ్యానికి ఆదిత్య హృదయం పారాయణ చేస్తారు ఆ తేజస్సే అందరి దేవతలలోను వుంది అని ఆదిత్య హృదయంలో చెప్తారు.

"ఏష, బ్రహ్మాచ, విష్ణుశ్చ, శివ, స్కంద, ప్రజాపతిః !
మహేంద్రో,ధనదః,కాలో,యమ,సోమో హ్యాపాంపతిః !!
పితరో, వసవ, స్సాధ్యా, హ్యశ్వినౌ, మరుతో, మమః !
వాయు, ర్వహ్నిః, ప్రజా,
ప్రాణా, ఋతుకర్తా ప్రభాకరః !!

అందుకే రావణ సంహారకాలంలో అగస్త్యుడు రాముని చేత ఆదిత్య హృదయాన్ని జపింపచేస్తాడు.

ఈ విశ్వంలో వున్నవన్ని మనలోనూ వున్నవి! చంద్రుడిని మనస్సుతో పోలుస్తారు మన శాస్త్రాల్లో చంద్రుని గమనమునకు అనుగుణ్యంగా మన మనస్సు పనిచేస్తుందంటారు జ్యోతిష శాస్త్రంలో.

చంద్రుడు భూమిచుట్టూ, భూమి సూర్యునిచుట్టూ తిరుగుతున్నవి అట్లాగే మనస్సు-ఈ శరీరాన్ని ఆపాదించుకొని అంటే తాదాత్మ్యం చెంది వున్నది. ఈ శరీరం తేజస్సును (ప్రాణాన్ని) ఆధారం చేసుకొని వున్నది.

చంద్రుడు, భూమికి_సూర్యునికి మధ్యకు వచ్చినపుడు పూర్ణిమ కాంతిలో పరిపూర్ణంగా ఉంటాడు. అట్లాగే చంద్రుడులాంటి మనస్సు శరీరధ్యాస విడిచి తేజస్సుతో (ఆ పరమాత్మ) తాదాత్మ్యం చెందితే పరిపూర్ణుడవుతాడు.

భూమిచుట్టూ వాయువు తిరుగుతూ వున్నది, ఆ వాయువు మనలోను ప్రాణవాయువుగా వుండి ఉచ్ఛ్వాస, నిశ్వాసలుగా తిరుగుతున్నది. సృష్టి, స్థితి, లయాలు సర్వ వేళలా జరుగుతున్నట్లుగానే మనలో గాలి పీల్చటం, వదలటం సర్వవేళలా ఈ శరీరంలో ప్రాణం వున్నంత వరకూ మనకు తెలియకుండానే జరుగుతున్నది.

ఈ ఉచ్ఛ్వాస నిశ్వాసలు ఇడ, పింగళ అనే నాడులుగుండా జరుగుతూ వుండాలి. ఈ రెండు నాడుల మధ్య అగోచరంగా వుంటుంది "సుషుమ్న" అనే నాడి.

మనలో కలిగే సంకల్పానికి_సంకల్పానికి మధ్య (సంధి) కాలము; గాలి పీల్చి,_వదిలే, మధ్య (సంధి) కాలమే "స్థితత్వం" అదే నారి-నారి నడుమ 'మురారి'. ఆ మురారే మన కృష్ణుడు_వాడే మన "అమ్మ". అంటే సంకల్పాలు ఆగిపోయినా ఉచ్ఛ్వాస, నిశ్వాసలు నిలిచి పోయినా, జరిగే క్రియే "సమాధి" స్థితి. అదిపొంది ఆ తేజ స్వరూపాన్ని తెలుసుకున్న వాడు "జ్ఞాని"_ఆ తేజస్సే తాను అయి (శరీరధారణచేసి) వచ్చినవాడు అవతారం.

దానిని గురించి చెప్పటానికి తాను అది అయి వుండాలి అది అయినపుడు మాటలు వుండవు. అందుకే అమ్మ చిదంబరరావు (తాతగారు) గారితో అంటుంది,

"నాది తెలిసి_తెలియని స్థితి" అని. అంటే అది ఏమిటో తనకు తెలుసు, తను అది అయినా మాటలలో చెప్పటానికి అందదు కనుక తెలియచెప్పటానికి ఎట్లా చెప్పాలో తెలియని స్థితి.

పరిమితమయిన రూపంలో వున్న, అమ్మ మనకు కనబడతూవున్నది. మనం అమ్మ సన్నిధిన, అనుభవించిన ఆనందం మనకు తెలిసిన స్థితి. అపరిమితమైన, అనంత మైన అమ్మయొక్క "సర్వాంతర్యామిత్వాన్ని", మనకు తెలియని స్థితి. ఆకారం తెలుస్తున్నది, అమ్మ నిరాకారం మనకు తెలియక వున్నది. దీనిని అమ్మ మాటల్లో:_

"అడిగేది_చెప్పటానికి, అందేది కాదు, అడగ టానికి-చెప్పటానికి, అంతే, మాటలకు అది అతీతమయి నది, అనుభవైకవేద్యం మాత్రమే. అంటే కేవలం మన స్సుకు, కంటికి సంభందించినది. దానిని మాటలలో పెట్టేటప్పటికి యదార్థం మరుగునపడి ఏదో చెప్తాము, విన్నవాళ్ళు ఏదో అర్థం చేసుకుంటారు_అందుకే మన అమ్మను "లలిత" నామావళిలో "వాగధీశ్వరి" అని వర్ణించారు.

కేనోపనిషత్‌లో కూడా మన అమ్మ చెప్పిందే చెపుతారు.

"నతత్ర చక్షుర్గచ్ఛతి, నవాక్ గచ్ఛతి, నోమనో, నవిద్మః నవిజానమః; యథా ఏతత్ అను శిష్యాత్, అన్యదేవతాత్ విదితాత్, అథః అవిదితాదధి,

(దానిని గూర్చి నేత్రములు చూడలేవు, వాక్కు పలక లేదు. మనస్సు చింతించలేదు, మాకు దానిని గూర్చి ఎలా తెలుపవలెనో తెలియదు. తెలిసిన దానికంటేను, తెలి యని దానికంటేను అది అతీతమయినది.

శ్రీ శంకరులు అంటారు వారి భాష్యంలో.

"తస్మాత్ తదేవ మనసః ఆత్మానం
ప్రత్యక్ చేతయి తారం బ్రహ్మవిద్ధి" అని

(మనస్సునకు చేతనత్వమును కల్పించే ఆత్మయే బ్రహ్మము అని తెలుసుకో.)

అమ్మ దీనినే చాలా సులభమయిన భాషలో చెపుతుంది. "ప్రేరణే భగవంతుడు నాన్నా" అని

ఇంకా ముందుకు వెళ్ళి అంటుంది. ''గజంలో అంగు ళాలు వున్నవి కాని, అంగుళంలో గజం లేదు" అని.

మనకు విడమరిచి చెప్పటానికే పరిమితమయిన రూపంలో ఆ "లలితమ్మ" అమ్మగా వచ్చింది. అందుకే అమ్మయొక్క పరిమితమయిన అమ్మ రూపాన్ని వర్ణించ కలమేమో గాని అందులో వున్న, ఆ అనంతమయిన శక్తిని ఎట్లా వర్ణించగలము ? ఆ పరిమితమయిన శరీర సాన్నిధ్యాన్ని, ఆ అనుభూతులని, మననం,-శ్రవ ణం చేయుటం మినహా?

"ఓం తత్సత్"

చండీ స్తవము

1 శ్లో॥ ప్రాతః స్మరామి శరదిందు కరోజ్వలాభాం
సద్రత్న వత్స కలకుండలహార శోభాం
దివ్యాయు ధోర్జిత సునీల సహస్ర హస్తాం
రక్తోత్పలాభ చరణాం మనసా పరేశామ్॥

2 శ్లో॥ ప్రాతర్నమామి మహిషాసురచండముండ
శుంభాసుర ప్రముఖ దైత్య వినాశ దక్షామ్
బ్రహ్మేంద్ర రుద్ర మునిమోహన శీల శీలాం
చండీం సమస్త సురమూర్తి మనేక రూపామ్॥

3 శ్లో॥ ప్రాతర్భజామి భజతా మభిలార్థ దాత్రీం
ధాత్రీం సమస్త జగతాం దురితాప హంత్రీమ్
సంసార బంధన విమోచన హేతుభూతాం
మాయాం పరాం మునిభి రంతరు పాస్యమానామ్॥

4 శ్లో॥ శ్లోకత్రయ మిదందేవ్యా
శ్చండికాయాః పఠేన్నరః
సర్వాన్ కామాన వాప్యేహ
దేవీలోకే మహీయతే॥

INVOKING

THE BLESSINGS OF THE MOTHER OF ALL



AMMA

JILLELAMUDI

FOR THE SUCCESSFUL COMPLETION OF HER PROJECT

Shri P. NAGASUNDARAM

POLISETTY BUILDINGS

RING ROAD

GUNTUR

విశ్వజనని

A. కుసుమ

అమ్మ! ఎవ్వరీ అమ్మ. ఈ అనంత విశ్వంలో జగజ్జననిగా ప్రాచ్య పాశ్చాత్యులచే కొలవబడిన అమ్మ గురించిన అధ్యయనంలో చిరుదీపిక ఈవ్యాసం.

నిత్యం ఎందరెందరో అమ్మను దర్శించి బాధా తప్త హృదయాలను చల్లబరచుకున్నారు. ఇహ సంబంధమైన కోరికలతో సంసార ఝంఝూటంలో ఎదురైన ఇబ్బందులను తట్టుకోలేక సతమతమవుతూ అమ్మ దరి చేరిన వారందరినీ సేదదీర్చిన కరుణామయి అమ్మ. పారమార్ధిక చింతనతో అమ్మ దరిచేరే వారున్నారా అంటే "భగవద్గీతలో కృష్ణ భగవానుడు" ఆర్తో, జిజ్ఞాసుః అర్ధార్ధి, జ్ఞానీచ" అంటూ ఆర్తులు, జిజ్ఞాసులు, అర్ధార్ధులు, జ్ఞానులు ఈ నాలుగు తరగతులకు చెందిన వారంతా నా భక్తులే అని చెప్పిన మాట గుర్తుకొస్తుంది.

ఎవరైనా పరమార్ధిక స్థితి గురించి ప్రశ్నించినా "మనస్సు నిలుపుకోవాలన్న కోరిక కలిగింది కదా! నీ సొంతమేమీ లేదు. దానికి తరుణం రావాలి. లౌకిక విషయాలకు ఏ శక్తి సాయపడుతుందో నీవు అడుగుతున్న పరమార్ధసితికి అదే సాయపడుతుంది" అన్నది. ఇహ జీవితంలో వాటిల్లే కష్టాలకు తాళలేక అమ్మను ఆశ్రయించిన వారికి అమ్మ అనుగ్రహంతో పాటు ఆధ్యాత్మికతను అలవరుచుకునే అవకాశాన్ని కలుగచేస్తుంది. ఆ వ్యక్తి తప్పించుకోలేడు. ఇహలోక సంబంధమైన విషయాల ద్వారా ఆధ్యాత్మికోన్నతి, దైవభక్తి కలుగచేస్తుంది.

భారతదేశపు అమూల్య వారసత్వం (INDIAS PRICELESS HERRITAGE) అనే ఆంగ్ల వ్యాసములలో సుప్రసిద్ధ న్యాయశాస్త్ర పారంగతుడు శ్రీ N.A. పాల్కీవాలా వ్రాసిన మాటలు "జీవితమంతా ఒక పరిశోధనాలయంలో చేసిన కృషి కంటే, యావ జ్జీవితం ఒక గ్రంధాలయంలో చేసిన పఠనం కంటే ఒక్క యోగివర్యుని అనుభవం ఎక్కువ ఫలితాన్ని ఇస్తుంది". భగవంతుడే గమ్యంగా వెళ్ళే రైలులో దారిచూపే కండక్టర్ వంటివాడే గురువు. "నేనేం మాట్లాడినా నా అనుభవం నుంచే మాట్లాడుతాను". అన్నది అమ్మ. మనం అమ్మను తెలుసుకోవాలన్నా అమ్మ అనుగ్రహం మనకు కావాలి. ఆ అనుగ్రహం వుంటే అమ్మను తెలుసుకోవటమే కాక అమ్మ అనుభవమే మనకు శాస్త్రం, సందేశం, ఉపదేశం, మార్గదర్శకం, ఉత్తమపాఠం, గురువు అవుతుంది. దాని కొఱకై మనం నిరంతరం తపించాలి. మన ఆర్తే మనలను, అమ్మ దగ్గఱకు, తీసుకునేలా చేస్తుంది. "అనుభవం శాస్త్రాన్ని ఇస్తుంది కానీ శాస్త్రం అనుభవాన్ని ఇవ్వదని" అమ్మ అంటుంది. భగవంతుడు లేడు అనేవాడికి, ఉన్నాడనే వాడికి, ఎవరూ అనేవాడికి సరిపోయేటట్లు చెప్పగలిగిందే శాస్త్రం అని అమ్మ నిర్ణయించింది. అమ్మ మాటలన్నీ ఆ పరిధిలో ఇమిడి పోతాయి. అందుకే "శాస్త్రాల్లో అమ్మ చెప్పేది వుండదు కాని అమ్మ చెప్పింది శాస్త్రమే" అని శ్రీ పాదవారు ఉద్ఘాటించారు.

అమ్మచే ప్రభావితులైన ఎందరో నాస్తికులు ఆస్తికులైనారు. భ్రష్టాచారులు శిష్టాచారులుగా, ధని కులు దానశీలురుగా, విద్యావంతులు వినయ సంపన్ను లుగా భక్తులు పరమభక్తులుగా మారినవారు వున్నారు. అమ్మయొక్క అపార కరుణ, ఆర్తత్రాణ పరాయణతకు నోచుకున్నవారు కోకొల్లలు. దేశ విదేశాల నుంచీ ఆర్తులు జిజ్ఞాసులు వచ్చి ఆ వాతావరణంలో ఉపశమనం పొందుతుంటారు. "గుర్తు చూపినవాడే గురువు" అంటుంది. వాళ్ళు గుర్తించే గురి ఇక్కడ కుదిరిందేమో అలా అమ్మను గురువుగా, దైవంగా, మాతృమూర్తిగా ఎలా భావించినా కానీ అమ్మలోని అతిలోక దివ్య ప్రేమకు ఆకర్షితులు కానివారు ఎవ్వరూ వుండరు. ఆ ఆప్యాయత, ఆ ఆత్మీయత, ఆ అనురాగం, ఆవాత్సల్యం,

ఆ కరుణ అద్వితీయమైనవి. మరి వేరెక్కడా దొరకనివి.

స్వామి వివేకానంద "యోగిపుంగవులు మానవులను ఉద్ధరించే మహనీయమూర్తులు. మహత్తరమైన వారి శక్తులు భౌతిక వాదులకు మింగుడుపడవు. సామాన్యులు బాహ్యదృష్టికి కనిపించని అనేక లోకాలను గోచరింపచేసి ఈశ్వర సాక్షాత్కారానికి దారి చూపుతాయి" అంటాడు. రాజయోగ హఠయోగ, భక్తి యోగముల ద్వారా గమ్యాన్ని అందుకోవటానికి ప్రయత్నిస్తారు. అమ్మ దగ్గర యోగ విభూతుల దర్శనం కాక అణకువతో విలసిల్లిన మృదురీతిని అవలోకిస్తాము. ఆ అవలోకన, మన బాధ్యతలను మనం నిర్వహించుకుంటూ ఆధ్యాత్మికతను అలవరచుకునేలా చేస్తుంది.

1979 లో అమ్మ లలితా సహస్రనామాలతో, కోటి నామ పారాయణ చేయించింది. తద్వారా ఎన్నో కోట్ల పారాయణ జరగటానికి నాంది పలికింది. వారి ద్వారా ఎందరెందరో ప్రభావితులైనారు. ప్రతి నిత్యం లలితా పారాయణ ఎన్నో గృహాలలో నిర్విఘ్నంగా ఇప్పటికీ జరుగుతూనేవుంది.

పూర్వం లలిత చేస్తే నెత్తి అణుస్తుందన్న అపవాదు వుండేది. దాన్ని దూరంచేసి వర్ణ, వర్గ, లింగబేధం లేకుండా అందరికీ అర్హతవున్నదని తెలియ చేసింది. అట్లే స్త్రీలకు దేవాలయంలో అర్చనాధికారం వుందని తెలియచేస్తూ అభిషేకాలు, అర్చనలు నిర్వహించే అధికారాన్ని స్త్రీలకు కలగచేసింది. ఇప్పటికీ అనసూయేశ్వరాలయంలో స్త్రీయే అర్చనలు చేస్తోంది. స్త్రీ, పురుషులకు కుల, మత, రహితంగా అడిగిన వారందరికీ ఉపనయనాలు చేసింది. గాయత్రీయాగంలో కుల, మత, వర్ణ, వర్గ, లింగబేధం లేకుండా అందరూ పాలుపంచుకునే అవకాశాన్ని కలుగచేసింది. మొగ పిల్లలు లేని శ్రీపాద గోపాల కృష్ణమూర్తిగారి అంత్యక్రియలను ఆయన కుమార్తె గాయత్రి ద్వారా చేయించి ఒక కొత్త ప్రక్రియను పాదుకొల్పి ఆచారాల్లోనే అనూహ్యమైన మార్పును తీసుకువచ్చింది.

మొట్టమొదటగా అమ్మను దర్శించినవారు భావోద్వేగానికిలోనై విలపిస్తారు. మనలోని భయాందోళనలన్నీ ఒక్కమారుగా తీసివేయబడినట్లయి, మన అంతరంగం ఊర్ధ్వలోకాలకు దూసుకు వెడుతుంది. మనలో మనకు తెలియకుండానే 'అమ్మ' అన్న పదమే మారు మ్రోగుతుంది. ఆ వత్తు ఎదలో పదిలమై అస్పష్టంగా వుండి అతిలోక జీవన పిపాసగా పరిపక్వమై తీరుతుంది.

1977 జూన్ 30 వ తేదిన 15 సం॥ల మా బాబుకు మేజర్ యాక్సిడెంట్ అయ్యింది. ఎవరికైనా తెలియ చేయాలన్న ఆలోచన కూడా లేకుండా అయోమయ స్థితిలో వున్నాము. సరిగ్గా ప్రమాదం జరిగన టైమ్‌లో అమ్మ, రక్తం వాంతి చేసుకుందిట. మా నాన్నగారి స్నేహితులు జిల్లెళ్ళమూడి వెడితే మాధవరావు మనవడు చితికిపోయాడురా అని చెప్పిందిట. అమ్మ కరుణా కటాక్షములవల్ల 2 నెలల్లో అంత పెద్ద ప్రమాదమునకు లోనయి కూడా కోలుకున్నాడు. అమ్మ దగ్గరకు వెళ్ళినప్పుడు భవిష్యత్‌లో వాడికి ఎటువంటి ఇబ్బంది లేకుండా వుంటుందా అని అమ్మని అడుగుదామనుకుని, సర్వం అమ్మే అనుకుంటూ మళ్ళీ అడగటమెందుకని, వచ్చేసాను. అమ్మ సర్వజ్ఞ కదా! తరువాత మా చెల్లెలు వెళ్ళి వాడిని చూడలేదమ్మా! ఎలా వున్నాడో ఏమో అంటే "వాడికేమే,! వాడికేంకాలేదని" చెప్పిందిట. "తాలు మాటరావటానికి తోలు నోరుకాదని" అమ్మ చెప్పినట్లుగా హాయిగా వున్నాడు. అంత మట్టుకు మా బంధువర్గంలో నేను అమ్మ దగ్గరకు వెడతానని విమర్శించే వారందరూ అమ్మ కరుణా కటాక్షాలకు ఆశ్చర్యచకితులైనారు. అందుకే "విన్నవాడు విమర్శిస్తాడు. కన్నవాడు వివరిస్తాడు. వింటే విమర్శ కాని కంటే విమర్శలేదని" అమ్మ చెప్పింది.

అమ్మతీరు ఎంతో నిరాడంబరంగా వుండి మనకు ఎంతో హాయిని కలుగచేస్తుంది. ఆందోళనలతో బిగిసిన ముఖాలు దరహాస చంద్రికలు అవుతాయి. ఆ చూపులో,

మనలను పునీతం చేసే గొప్ప ప్రవాహంలో ప్రక్షాళితులై మనలో నూతనోత్తేజం చోటు చేసుకుంటుంది. అందరినీ ఒకే విధమయిన ప్రేమ ఆదరాలతో వోలలాడిస్తుంది. మనలో తననే చూచుకుంటానంటుంది కాబట్టి మనలో మార్పు తీసుకురావటంలో అమ్మ ప్రేమకు ఉన్న శక్తి మరి దేనికీ లేదు.

రవి అన్నయ్య పెళ్ళికి మాకు బట్టలు పెడ్తుంటే, మా కెందుకమ్మా అంటే "మీకు పెట్టుకుంటే నాకు సంతోషము. మీకు నేర్పటానికి" అని అన్నది. "తినకపోతే మీరు చిక్కిపోతారు. మీకు పెట్టుకోనకపోతే నేను చిక్కిపోతాను. మీరు తింటే నేను తిన్నట్లే'' అన్నది. జిల్లేళ్ళమూడికి ఆకలితో రావచ్చుకానీ, ఆకలితో అక్కడనుండి వెళ్ళకూడదని వచ్చిన అందరికీ అన్నంతో పాటు బట్టలు పెట్టాలనివుందంది. ఇంత మటుకు చరిత్రలో ఏదో ఆశించి చేసిన వారిని చూశాము కాని మన నుంచీ ఏమీ కోరకుండానే మన యోగక్షేమాలను కన్నుకోవటం విశ్వజనని అయిన అమ్మకే చెల్లింది. "నాకు పని అంటూ వుంటే — అది మీకు కనబడటమే'' అన్నది. ఎంత హాయైన ఆలోచన. అమ్మ మాటల్లోని అనురాగాన్ని అప్యాయతను మనం గ్రహించకల్గితే జీవితంలో కోరదగినదంటూ ఏమీ వుండదు.

ప్రేమాంబోనిధియైన అమ్మ ఒడిలో వోలలాడిన వారి ఆనందానికి అవధులుండవు. తాను భౌతికంగా మన మధ్య లేకపోయినా సర్వత్రా నిండియున్న శక్తి ఎప్పటి కప్పుడు మనకు కావలసిన అనురాగాన్ని, ఆనందాన్ని కలుగ చేస్తూనే వుంటుంది. మన ఆలోచనల ప్రతిరూపమై వున్న అమ్మను కొలవటానికి ఏ కొలత అయితే సరిపోతుంది? మానం, మేయం మాతా అమ్మేకదా!

"జయహో మాతా శ్రీ అనసూయా
రాజ రాజేశ్వరి శ్రీ పరాత్పరి,''

INVOKING

THE BLESSINGS OF THE MOTHER OF ALL

AMMA JILLELLAMUDI

FOR THE SUCCESSFUL COMPLETION OF HER PROJECT

Rear Adm. VISHNU BHAGAWAT
AVSM,

Dy. CHIEF OF NAVAL STAFF

NAVAL HEADQUARTERS
NEW DELHI-110 011.

:- అమ్మ - రాజరాజేశ్వరి -:

రచన : మల్లాప్రగడ శ్రీరంగారావు

శ్రీ రాజేశ్వరి! కాంచనామలతనో! నాగేశ్వరార్ధాంగిని!
సర్వాభీష్టదే! లోకరక్షణ కళా శ్రీ మాతృరూపేంబికే!
త్వత్కారుణ్యరసం హిజీవనధియా వాంఛన్తి యే మానవాః
తేసర్వేభవదీయ సన్నిధి వశాదానంద మాపేదిరే.

సమస్త ప్రాణుల్లోనూ వ్యక్తమయ్యే చైతన్యమే పరాశక్తి. ఆ పరాశక్తికి నామ రూపాలు లేవు. ఆ శక్తిని సాధకుడు తనకు నచ్చిన ఏదో ఒక రూపంలో భావిస్తాడు. నామ రూపాలకు అతీతమైన పరాశక్తి సాధకుల సౌకర్యం కొరకు అనేక నామరూప భేదాలతో ప్రకాశిస్తూ ఇష్ట దైవాలుగా అర్చామూర్తులుగా లోకంలో ప్రసిద్ధి పొందుతోంది. ఈ తత్వాన్ని భారతీయ పురాణ వాఙ్మయం చక్కగా విశదీకరించింది.

సమస్త భువనాలకు ఆధారమైన పరాశక్తిని 'లలిత' గా 'రాజరాజేశ్వరి' గా 'భువనేశ్వరి' గ అభివర్ణిస్తూ ఆమె అద్భుత చరిత్రను బ్రహ్మాండ పురాణంలోని లలితోపాఖ్యానం వివరించింది. హయగ్రీవుడు అగస్త్యుడికి దేవీతత్వాన్ని ప్రబోధిస్తూ ఆమె స్వరూపాన్ని రాక్షస సంహారాన్ని సన్నివేశాలను, భక్తులను అనుగ్రహించే ఫల విశేషాలను, సాధనా పద్ధతులను, ఉపాసనా రహస్యాలను వివరించాడు. ఈవివరణ అంతా శ్రీ లలితా సహస్రనామావళిగా వెలువడింది.

జిల్లెళ్ళమూడిలో అవతరించిన అమ్మ తన మాటల ద్వారా తన ఆచరణ ద్వారా ప్రేమ తత్వాన్ని ప్రబోధిస్తూనే ఈ తత్త్వం సిద్ధించడానికి అవసరమైన సాధనలను కూడా వివరించింది. అనంతమైన దివ్యశక్తి మనం గుర్తించడానికి వీలుగా పరిమితమైన రూపంలో అవతరిస్తుంది. ఈ విషయాన్నే అమ్మ "రూపం పరిమితం, శక్తి అపరిమితం" అనే మాటల్లో సూచించింది.

నామరూపాల్లో భేదం తప్ప తత్త్వం అంతా ఒక్కటే అని అమ్మ ప్రబోధించింది. ఏరూపమూ లేనివాడు గనుక దైవం ఏ రూపంలో అయినా దర్శనమిస్తాడు. ఏ పేరూ లేనివాడు గనుకే ఏ పేరుతో పిలిచినా పలుకుతాడు. "అన్ని రూపాలూ ఆయనవే గనుక రూప రహితుడు. అన్ని నామాలూ ఆయనవే గనుక నామ రహితుడు" అని వివరించింది అమ్మ. దైవం సర్వాంతర్యామి. అన్నింటిలోను అంతటా ఉండడమే కాదు. ఆ దైవం, అమ్మ దృష్టిలో అన్నీ తానై ఉన్నాడు! అందుకే అమ్మ త్యాగరాజకృతిని ఉదహరిస్తూ "చీమలో దోమలో దైవం ఉండడం కాదు చీమగా దోమగా ఉన్నది దైవమే" అని ప్రకటించింది. అయినా సాధన దశలో విగ్రహారాధనకు అమ్మ ఆమోదించింది. "నది నిండుగా ప్రవహిస్తున్నా దాహం తీర్చుకొనే వాడికి దిగటానికి రేవు కావాలి." అని కూడా వివరించింది. నామ రూపాత్మకమైన దైవాన్ని మనసారా అర్చించడం ద్వారా నామ రూపాలకు అతీతమైన పర తత్వాన్ని అందుకోవచ్చునని మన ఆధ్యాత్మిక వాఙ్మయం ప్రబోధిస్తోంది.

"ప్రథమం సగుణ మాశ్రిత్యతతో నిర్గుణ మాశ్రయేత్" అన్న సంప్రదాయ సూక్తిని "నిగ్రహం కొరకే విగ్రహం" అనే మాటల్లో అమ్మ వివరించింది. ఈవిధమైన సాధనలో భాగంగానే జిల్లెళ్ళమూడిలో తన సన్నిధిలో నిత్యమూ ఉభయ సంధ్యల్లోను సుప్రభాత సంధ్యావందనాది ప్రార్థనలను, ఆలయాలలో

అర్చనలను అభిషేకాలను ఆమోదించింది అమ్మ. ప్రతి సోమవారం శ్రీ అనసూయేశ్వరాలయంలోను ప్రతి శుక్రవారం హైమాలయంలోను జరుగుతున్న శ్రీ లలితా లక్షనామార్చనల ద్వారా కోటికి పైగా లలితా నామం జిల్లెళ్ళమూడిలో ప్రతి సంవత్సరము ప్రతిధ్వనిస్తూనే వుంది.

ఏదైనా జరగాలనే సంకల్పం అమ్మ అందించిన ప్రేరణగానే మనం భావించవచ్చు. "తోచిందేదో చెయ్యి. తోపింపచేసేది వాడేగా" అన్నది అమ్మ. ఆమె ఇచ్చిన ఆదేశం మనకు శిరోధార్యం. "నమాతుః పరదైవతమ్" అని ఆర్యోక్తి. ఎనలేని ప్రేమకు వాత్సల్యానికి కారుణ్యానికి పవిత్రతకు మారుపేరు మాతృమూర్తి. అందుకే వేదఋషులు దైవాన్ని తల్లిగా దర్శించారు. తరించారు. "మాతృ దేవోభవ" అని శ్రుతివాక్యం. భారతీయ సంప్రదాయంలో జన్మనిచ్చిన తల్లికి విశిష్టమైన స్థానం ఉంది. అలాంటపుడు సమస్త జగత్తునకు జన్మనిచ్చిన తల్లులకు తల్లియైన "శ్రీమాత" కు ఎంతటి పూజనీయమైన స్థానం ఉందో మనం గుర్తించవచ్చు. పరతత్వాన్ని మాతృరూపంలో ఉపాసించే పద్ధతి వేద కాలం నుండి ఉన్నది. ఋగ్వేదంలో కనిపించే "అదితి" సర్వలోక జనని. ఆమెను విశ్వధాత్రిగా ముక్తిప్రదాయినిగా దేవీశూక్తం వర్ణించింది.

"దేవీ భాగవత" టీకలో "ఉపక్రమణిక" అందిస్తూ

"ఆరాధ్యా పరమాశక్తిః సర్వైరపిసురాసురైః
మాతుఃపరతరం కించిదధికం న జగత్త్రియే
ధిక్ ధిక్ ధిక్ ధిక్ చ తజ్జన్మ యోన పూజయతే శివాం
జననీం సర్వ జగతః కరుణారస సాగరామ్"

దయాసముద్రయైన విశ్వజనని కంటె పూజింపదగినవారు లేరని ఆమెను ఆరాధింపని వారి జన్మ వ్యర్థమని నీలకంఠుడు నిష్కర్షగా నిర్ణయించాడు.

తొలియైన ఆ తల్లిని ఆరాధించడానికి మార్గం ఏమిటి? ఏయే సాధనలు సాగించాలి? అని మనకు, సందేహం కలుగుతుంది. "సాధ్యమైనదే సాధన" అంటూ అమ్మ మనలను వెన్నుతట్టి ప్రోత్సహించింది. అలసులు, మందబుద్ధి యుతులు అల్పతరాయువులు, ఉగ్రరోగ సంకలితులు అయిన కలియుగంలోని మానవులు కష్టతరమైన సాధనలు సాగించలేరు. యజ్ఞయాగాది క్రతువులను అందరూ నిర్వహించలేరు. తపస్సు అందరికి ఆచరణ సాధ్యం కాదు. అందరికి అందుబాటులో ఉండే సులభమైన తరణోపాయం నామ సంకీర్తనం. అనంతమైన శక్తిని పరిమితమైన రూపం ద్వారా గుర్తించినట్లే ఆ రూపాన్ని నామం ద్వారా అందుబాటులోకి తెచ్చుకొనే మార్గమే నామ సంకీర్తనం. నామికి (నామంతో పిలువబడే దైవానికి) నామానికి భేదం లేదు. మనం ఏ పేరుతో పిలిస్తే ఆపేరు గల వ్యక్తి పలకడం నిత్యజీవితానుభవంలో చూస్తూనే ఉన్నాం. రూప సాక్షాత్కారానికి నామ సంకీర్తనమే సులభతరమైన సాధన. శ్రీరామ సందర్శనం కొరకు పరితపించిన రామదాసు "నీలఘనాభ మూర్తి వగు నిన్ను మదిం, గనగోరివేడినన్ జాలము చేసి దాగెదవు. సంస్తుతి కెక్కిన రామనామమేమూలను దాచుకోగలవు"? అని తన దైవాన్ని నిలదీసి ప్రశ్నించి రామనామం ద్వారా తరించిన మహాభక్తుడు.

అమ్మ "నామ పారాయణప్రీత" నీగుండెలో నామంతో గుడి కట్టుకోనాన్నా" అన్నది అమ్మ. గుండెలో నామంతో గుడి కట్టుకోవాలన్నా గుండెలో నామం గూడుకట్టుకోవాలన్నా అమ్మ నామం ఆర్తితో ఆలపించడమే రాచబాట! అర్కపురిలో అనుక్షణం అమ్మ నామం వినిపిస్తూ ఉండడంలోని అంతర్యమిదే.

" మామర్చయతు మావా విద్యాం జపతువాసవా
కీర్తయేన్నామ సాహస్రం ఇదం మత్ప్రీతయే సదా ॥

సహస్రనామ పారాయణమే అమ్మకు ప్రీతి కలిగిస్తుందని బ్రహ్మాండ పురాణంలోని ఉత్తరపీఠికలోని పై శ్లోకం సాక్ష్యం చెప్తున్నది. శ్రీ లలితా సహస్రనామ పారాయణం ఆయురారోగ్యాలను, భోగభాగ్యాలను, సమస్త పురుషార్థాలను, సకల పుణ్యఫలాలను, సమస్త విద్యలను సర్వ సంపదలను, ఆత్మజ్ఞానాన్ని ధర్మాసక్తిని, చివరకు మోక్షాన్ని సైతం ప్రసాదిస్తుందని, సకలపాపాలను పరిహరిస్తుందని సర్వభయ సందేహాలను వారిస్తుందని, సకల శత్రు వినాశం కలిగించి విజయాన్ని అనుగ్రహిస్తుందని హయగ్రీవుడు ఫలశ్రుతి విశేషాలను వివరించాడు. ఆర్తులకు దుఃఖోపశమనం, అర్థార్థులకు ఆశించిన ఫలం, జిజ్ఞాసువులకు ఆత్మజ్ఞానం, జ్ఞానులకు కైవల్యం కరతలామలకం చేసే కల్పతరువు శ్రీ లలితా సహస్ర నామావళి. ఆ బాలగోపాలం అందరు అమ్మ సన్నిధిలో నామ పారాయణం చేయడం జిల్లెళ్ళమూడిలో అమ్మ నేర్పిన మొదటి సాధన. చివరి సాధన కూడ. అనంతమైన అమ్మ ప్రేమ తత్వంలో మనం ఐక్యంకావాలని మన ఆకాంక్ష. అమ్మ బిడ్డలుగా మనందరి సాధనకు పరమార్థమదే. మన దృష్టిలో తెలిసినవారు తెలియనివారు, సామాన్యులు మహాత్ములు, సాధకులు సిద్ధులు ఉండవచ్చు గాని అమ్మ దృష్టిలో ఈ తారతమ్యం లేదు. అమ్మది 'విచక్షణ లేని వీక్షణం' ఎందరో మహానుభావులు అని త్యాగరాజు గానం చేస్తే 'అందరు మహానుభావులే' అని వివరించింది అమ్మ.

'నువ్వు సాక్షాత్తు రాజరాజేశ్వరివి' అని అమ్మతో ఒక సోదరుడంటే 'మీరు కానిది నేనేది కాదునాన్నా' అని సమాధానమిచ్చింది, 'నేను మీలాంటి దాన్నే' అని పలికి తనకు మనకు మధ్య ఉన్న సరిహద్దు రేఖను చెరిపివేసింది అమ్మ. 'అందరికి సుగతే' అని 'నా ఒడి విడిచి ఎవరూ లేరని' మీరంతా నా బిడ్డలే కాదు నా అవయవాలు కూడా" అని నిర్ద్వంద్వంగా ప్రకటించి తనతో ఐక్యాన్ని మనందరికి ప్రసాదించింది అమ్మ.

మన్నవ గ్రామంలోని బావిలో కన్పించిన రాగి యంత్రం ఏమిటో తెలియక సతమతమవుతున్న పెద్దలతో "అది రాజరాజేశ్వరీ యంత్రం" అని బాల్యంలోనే తెలియచేసి తన రాజరాజేశ్వరీ తత్వాన్ని నిగూఢంగా సూచించింది. "దరహాసోజ్జ్వలన్ముఖీ" "నానాభరణ భాసురా" "సర్వాభరణ భూషితా" వంటి లలితా నామాలు రాజరాజేశ్వరీ రూపయైన అమ్మను దర్శింపచేస్తాయి.

మనలోని అజ్ఞాన నిర్మాల్యాన్ని తొలగించుకొనే తెలివిని మనకు ప్రసాదించడానికే మన కొరకు అమ్మగా దిగివచ్చింది ఆపరాశక్తి. "తెలియనిది తెలియచెప్పడానికే నారాక" అని తన అవతార ప్రయోజనాన్ని స్వయంగా ప్రకటించింది. నామ రూపాత్మకమైన జగత్తులో దేనికది వేరుగా కన్పిస్తున్నా తత్వదృష్టిలో అంతా ఒకటిగా అనిపిస్తుంది. ఈస్థితిని వివరిస్తూనే "జ్ఞానం అంటే భావం మారటమే" అన్నది అమ్మ. "అనాది నిధనా" అయిన అమ్మకు అంతంలేదు. "మరణమంటే మార్పే కాని వినాశం కాదు" అని తన నిత్యత్వాన్ని సర్వవ్యాపకత్వాన్ని వెల్లడించింది అమ్మ. అట్టి పరిపక్వబుద్ధిని పొందినపుడు రాగద్వేషాలకు తావుండదు. అమ్మ దూరమైనది అన్న భావం కలిగినపుడు రాగద్వేషాలు విజృంభించి అశాంతికి అనర్థాలకు ఆలవాలములై ఆసురత్వాన్ని ప్రకోపింపచేస్తాయి. అలా కాకుండ అమ్మ మాటలను అనుక్షణం స్మరించడమేగాక ఆచరణలో నిరూపించుకుంటూ అమ్మ అనుగ్రహించిన జ్ఞాన కాంతులలో మన జీవన యాత్ర ప్రశాంతంగా సాగించుకొంటూ మనలోని తామసికవికారాలను దుష్ట ప్రవృత్తులను విచ్ఛిన్నం చేసి మన జీవితాలను వెలుగుబాటలో నడిపించమని అమ్మను ప్రార్థించుదాం. మన హృదయ వేదికలపై అవతరించి సమత్వాన్ని పెంచి వెలుగు జిలుగులను విరజిమ్మాలని భక్తితో అమ్మను ఆహ్వానించుదాం. అశాంతిని అణచి ప్రశాంతిని ప్రసాదింపుమని నిండుమనస్సులతో అమ్మకు నివేదించుకుందాం. ఇదే నిజమైన నిష్ఠ. ఇదే అసలైన ఆరాధన.

అర్కపురి యందు నలరారు హైమజనని
రాజరాజేశ్వరీ దేవి రాణ్మహే
కోరు వారికి కొంగు బంగార మగుచు
విశ్వజననిగ వసుధపై వినుతిగాంచె.

" సర్వేజనాః సుఖినోభవన్తు "

ఓం శాంతిః

శ్రీ శివాష్టకమ్

శ్లో॥ ప్రభుం ప్రాణనాథం విభుం విశ్వనాథం। జగన్నాథ నాథం సదానంద భాజామ్
భవత్ భవ్య భూతేశ్వరం భూతనాథం। శివం శంకరం శంభు మీశానమీడే॥

శ్లో॥ గళేరుండమాలం తనౌ సర్పజాలం। మహాకాలకాలం గణేశాది పాలం
జటాఝూట గంగోత్తరం గైర్విశాలం। శివం శంకరం శంభు మీశానమీడే॥

శ్లో॥ ముదామాకరం మండనం మండయంతం। మహా మండలం భస్మభూషాధరం
తం అనాదిం హ్యపారం మహామోహమారం। శివం శంకరం శంభు మీశానమీడే॥

శ్లో॥ వటాధోనివాసం మహాట్టాట్టహాసం। మహాపాపనాశం సదా సుప్రకాశం
గిరీశం మాహేశం శివ మీశ్వరం। శివం శంకరం శంభు మీశానమీడే॥

శ్లో॥ గిరీంద్రాత్మజా సంగృహీతార్ధదేహం గిరౌ సంస్థితం సర్వదాపన్న గేహం
పరబ్రహ్మ బ్రహ్మదిభి ర్వంద్యమానం। శివం శంకరం శంభు మీశానమీడే॥

శ్లో॥ కపాలం త్రిశూలం కరాభ్యాం దధానం। పదాంభోజ నమ్రాయ కామందదానామ్
వలీవర్ధయానం సురాణాం ప్రధానాం। శివం శంకరం శంభు మీశానమీడే॥

శ్లో॥ శరత్ చంద్ర గాత్రం గణానంద పాత్రం। త్రినేత్రం పవిత్రం ధనేశస్య మిత్రమ్
అపర్ణా కళత్రం సదా సచ్చరిత్రం। శివం శంకరం శంభు మీశానమీడే॥

శ్లో॥ హరం సర్పహారం చితాభూ విహారం। భవం వేదసారం సదా నిర్వికారం
శ్మశానే వసంతం మనోజం దహంతం। శివం శంకరం శంభు మీశానమీడే॥

శ్లో॥ స్వయం యఃప్రభాతే హరశ్శూలపాణే। పఠేత్ స్తోత్ర రత్నం త్విహప్రాప్యరత్నం
సుపుత్రం సుధాన్యం సుమిత్రం కళత్రం। విచిత్రైః సమారాధ్య మోక్షం ప్రయాతి॥

అన్ని రూపాలూ ఆయనవే కనుక ఆయన రూప రహితుడు
అన్ని గుణాలూ ఆయనవే కనుక ఆయన గుణ రహితుడు —"అమ్మ"

INVOKING

THE BLESSINGS OF
THE MOTHER OF ALL

AMMA
JILLELAMUDI

FOR THE SUCCESSFUL
COMPLETION
OF HER PROJECT

Shri P. NAGASUNDARAM

POLISETTY BUILDINGS

RING ROAD

GUNTUR

విశ్వజనని

A. కుసుమ

అమ్మ! ఎవ్వరీ అమ్మ. ఈ అనంత విశ్వంలో జగజ్జననిగా ప్రాచ్య పాశ్చాత్యులచే కొలవబడిన అమ్మ గురించిన అధ్యయనంలో చిరుదీపిక ఈవ్యాసం.

నిత్యం ఎందరెందరో అమ్మను దర్శించి బాధా తప్త హృదయాలను చల్లబరచుకున్నారు. ఇహ సంబంధమైన కోరికలతో సంసార ఝంఝాటంలో ఎదురైన ఇబ్బందులను తట్టుకోలేక సతమతమవుతూ అమ్మ దరి చేరిన వారందరినీ సేదదీర్చిన కరుణామయి అమ్మ. పారమార్థిక చింతనతో అమ్మ దరిచేరే వారున్నారా అంటే "భగవద్గీతలో కృష్ణ భగవానుడు" ఆర్తో, జిజ్ఞాసుః అర్థార్థి, జ్ఞానీచ" అంటూ ఆర్తులు, జిజ్ఞాసులు, అర్థార్థులు, జ్ఞానులు ఈ నాలుగు తరగతులకు చెందిన వారంతా నా భక్తులే అని చెప్పిన మాట గుర్తుకొస్తుంది.

ఎవరైనా పరమార్థిక స్థితి గురించి ప్రశ్నించినా "మనస్సు నిలుపుకోవాలన్న కోరిక కలిగింది కదా! నీ సొంతమేమీ లేదు. దానికి తరుణం రావాలి. లౌకిక విషయాలకు ఏ శక్తి సాయపడుతుందో నీవు అడుగుతున్న పరమార్థస్థితికి అదే సాయపడుతుంది" అన్నది. ఇహ జీవితంలో వాటిల్లే కష్టాలకు తాళలేక అమ్మను ఆశ్రయించిన వారికి అమ్మ అనుగ్రహంతో పాటు ఆధ్యాత్మికతను అలవరుచుకునే అవకాశాన్ని కలుగచేస్తుంది. ఆ వ్యక్తి తప్పించుకోలేడు. ఇహలోక సంబంధమైన విషయాల ద్వారా ఆధ్యాత్మికోన్నతి, దైవభక్తి కలుగచేస్తుంది.

భారతదేశపు అమూల్య వారసత్వం (INDIAS PRICELESS HERRITAGE) అనే ఆంగ్ల వ్యాసములలో సుప్రసిద్ధ న్యాయశాస్త్ర పారంగతుడు శ్రీ N.A. పాల్కీవాలా వ్రాసిన మాటలు "జీవితమంతా ఒక పరిశోధనాలయంలో చేసిన కృషి కంటే, యావ జ్జీవితం ఒక గ్రంథాలయంలో చేసిన పఠనం కంటే ఒక్క యోగివర్యుని అనుభవం ఎక్కువ ఫలితాన్ని ఇస్తుంది". భగవంతుడే గమ్యంగా వెళ్ళే రైలులో దారిచూపే కండక్టర్ వంటివాడే గురువు. "నేనేం మాట్లాడినా నా అనుభవం నుంచే మాట్లాడుతాను". అన్నది అమ్మ. మనం అమ్మను తెలుసుకోవాలన్నా అమ్మ అనుగ్రహం మనకు కావాలి. ఆ అనుగ్రహం వుంటే అమ్మను తెలుసుకోవటమే కాక అమ్మ అనుభవమే మనకు శాస్త్రం, సందేశం, ఉపదేశం, మార్గదర్శకం, ఉత్తమపాఠం, గురువు అవుతుంది. దాని కొఱకై మనం నిరంతరం తపించాలి. మన ఆర్తే మనలను, అమ్మ దగ్గఱకు, తీసుకునేలా చేస్తుంది. "అనుభవం శాస్త్రాన్ని ఇస్తుంది కానీ శాస్త్రం అనుభవాన్ని ఇవ్వదని" అమ్మ అంటుంది. భగవంతుడు లేడు అనేవాడికి, ఉన్నాడనే వాడికి, ఎవరూ అనేవాడికి సరిపోయేటట్లు చెప్పగలిగిందే శాస్త్రం అని అమ్మ నిర్ణయించింది. అమ్మ మాటలన్నీ ఆ పరిధిలో ఇమిడి పోతాయి. అందుకే "శాస్త్రాల్లో అమ్మ చెప్పేది వుండదు కాని అమ్మ చెప్పింది శాస్త్రమే" అని శ్రీ పాదవారు ఉద్ఘాటించారు.

అమ్మచే ప్రభావితులైన ఎందరో నాస్తికులు ఆస్తికులైనారు. భ్రష్టాచారులు శిష్టాచారులుగా, ధని కులు దానశీలురుగా, విద్యావంతులు వినయ సంపన్నులుగా భక్తులు పరమభక్తులుగా మారినవారు వున్నారు. అమ్మయొక్క అపార కరుణ, ఆర్తత్రాణ పరాయణతకు నోచుకున్నవారు కోకొల్లలు. దేశ విదేశాల నుంచీ ఆర్తులు జిజ్ఞాసులు వచ్చి ఆ వాతావరణంలో ఉపశమనం పొందుతుంటారు. "గుర్తు చూపినవాడే గురువు" అంటుంది. వాళ్ళు గుర్తించే గురి ఇక్కడ కుదిరిందేమో అలా అమ్మను గురువుగా, దైవంగా, మాతృమూర్తిగా ఎలా భావించినా కానీ అమ్మలోని అతిలోక దివ్య ప్రేమకు ఆకర్షితులు కానివారు ఎవ్వరూ వుండరు. ఆ ఆప్యాయత, ఆ ఆత్మీయత, ఆ అనురాగం, ఆ వాత్సల్యం,

ఆ కరుణ అద్వితీయమైనవి. మరి వేరెక్కడా దొరకనివి.

స్వామి వివేకానంద "యోగిపుంగవులు మానవులను ఉద్ధరించే మహనీయమూర్తులు. మహత్తరమైన వారి శక్తులు భౌతిక వాదులకు మింగుడుపడవు. సామాన్యులు బాహ్యదృష్టికి కనిపించని అనేక లోకాలను గోచరింపచేసి ఈశ్వర సాక్షాత్కారానికి దారి చూపుతాయి" అంటాడు. రాజయోగ హఠయోగ, భక్తియోగముల ద్వారా గమ్యాన్ని అందుకోవటానికి ప్రయత్నిస్తారు. అమ్మ దగ్గర యోగ విభూతుల దర్శనం కాక అణకువతో విలసిల్లిన మృదురీతిని అవలోకిస్తాము. ఆ అవలోకన, మన బాధ్యతలను మనం నిర్వహించుకుంటూ ఆధ్యాత్మికతను అలవరచుకునేలా చేస్తుంది.

1979 లో అమ్మ లలితా సహస్రనామాలతో, కోటి నామ పారాయణ చేయించింది. తద్వారా ఎన్నో కోట్ల పారాయణ జరగటానికి నాంది పలికింది. వారి ద్వారా ఎందరెందరో ప్రభావితులైనారు. ప్రతి నిత్యం లలితా పారాయణ ఎన్నో గృహాలలో నిర్విఘ్నంగా ఇప్పటికీ జరుగుతూ నేవుంది.

పూర్వం లలిత చేస్తే నెత్తి అణుస్తుందన్న అపవాదు వుండేది. దాన్ని దూరంచేసి వర్ణ, వర్గ, లింగబేధం లేకుండా అందరికీ అర్హతవున్నదని తెలియ చేసింది. అల్లే స్త్రీలకు దేవాలయంలో అర్చనాధికారం వుందని తెలియచేస్తూ అభిషేకాలు, అర్చనలు నిర్వహించే అధికారాన్ని స్త్రీలకు కలగచేసింది. ఇప్పటికీ అనసూయేశ్వరాలయంలో స్త్రీయే అర్చనలు చేస్తోంది. స్త్రీ, పురుషులకు కుల, మత, రహితంగా అడిగిన వారందరికీ ఉపనయనాలు చేసింది. గాయత్రీయాగంలో కుల, మత, వర్ణ, వర్గ, లింగబేధం లేకుండా అందరూ పాలుపంచుకునే అవకాశాన్ని కలుగచేసింది. మొగ పిల్లలు లేని శ్రీపాద గోపాల కృష్ణమూర్తిగారి అంత్య క్రియలను ఆయన కుమార్తె గాయత్రి ద్వారా చేయించి ఒక కొత్త ప్రక్రియను పాదుకొల్పి ఆచారాల్లోనే అనూహ్యమైన మార్పును తీసుకువచ్చింది.

మొట్టమొదటగా అమ్మను దర్శించినవారు భావోద్వేగానికిలోనై విలపిస్తారు. మనలోని భయాందోళనలన్నీ ఒక్కమారుగా తీసివేయబడినట్లయి, మన అంతరంగం ఊర్ధ్వలోకాలకు దూసుకు వెడుతుంది. మనలో మనకు తెలియకుండానే 'అమ్మ' అన్న పదమే మారు మ్రోగుతుంది. ఆ వత్తు ఎదలో పదిలమై అస్పష్టంగా వుండి అతిలోక జీవన పిపాసగా పరిపక్వమై తీరుతుంది.

1977 జూన్ 30 వ తేదిన 15 సం॥ల మా బాబుకు మేజర్ యాక్సిడెంట్ అయ్యింది. ఎవరికైనా తెలియ చేయాలన్న ఆలోచన కూడా లేకుండా అయోమయ స్థితిలో వున్నాము. సరిగ్గా ప్రమాదం జరిగన టైమ్‌లో అమ్మ, రక్తం వాంతి చేసుకుందిట. మా నాన్నగారి స్నేహితులు జిల్లేళ్ళమూడి వెడితే మాధవరావు మనవడు చితికిపోయాడురా అని చెప్పిందిట. అమ్మ కరుణా కటాక్షములవల్ల 2 నెలల్లో అంత పెద్ద ప్రమాదమునకు లోనయి కూడా కోలుకున్నాడు. అమ్మ దగ్గరకు వెళ్ళినప్పుడు భవిష్యత్‌లో వాడికి ఎటువంటి ఇబ్బంది లేకుండా వుంటుందా అని అమ్మని అడుగుదామనుకుని, సర్వం అమ్మే అనుకుంటూ మళ్ళీ అడగటమెందుకని, వచ్చేసాను. అమ్మ సర్వజ్ఞ కదా! తరువాత మా చెల్లెలు వెళ్ళి వాడిని చూడలేదమ్మా! ఎలా వున్నాడో ఏమో అంటే "వాడికేమే,! వాడికేం కాలేదని" చెప్పిందిట. "తాలు మాటరావటానికి తోలు నోరుకాదని" అమ్మ చెప్పినట్లుగా హాయిగా వున్నాడు. అంత మట్టుకు మా బంధువర్గంలో నేను అమ్మ దగ్గరకు వెడతానని విమర్శించే వారందరూ అమ్మ కరుణా కటాక్షాలకు ఆశ్చర్యచకితులైనారు. అందుకే "విన్న వాడు విమర్శిస్తాడు. కన్నవాడు వివరిస్తాడు. వింటే విమర్శ కాని కంటే విమర్శలేదని" అమ్మ చెప్పింది.

అమ్మతీరు ఎంతో నిరాడంబరంగా వుండి మనకు ఎంతో హాయిని కలుగచేస్తుంది. ఆందోళనలతో బిగిసిన ముఖాలు దరహాస చంద్రికలు అవుతాయి. ఆ చూపులో,

మనలను పునీతం చేసే గొప్ప ప్రవాహంలో ప్రక్షాళితులై మనలో నూతనోత్తేజం చోటు చేసుకుంటుంది. అందరినీ ఒకే విధమయిన ప్రేమ ఆదరాలతో వోలలాడిస్తుంది. మనలో తననే చూచుకుంటానంటుంది కాబట్టి మనలో మార్పు తీసుకురావటంలో అమ్మ ప్రేమకు ఉన్న శక్తి మరి దేనికీ లేదు.

రవి అన్నయ్య పెళ్ళికి మాకు బట్టలు పెడ్తుంటే, మా కెందుకమ్మా అంటే "మీకు పెట్టుకుంటే నాకు సంతోషము. మీకు నేర్పటానికి" అని అన్నది. "తినకపోతే మీరు చిక్కిపోతారు. మీకు పెట్టుకొనకపోతే నేను చిక్కిపోతాను. మీరు తింటే నేను తిన్నట్లే'' అన్నది. జిల్లేళ్ళమూడికి ఆకలితో రావచ్చుకానీ, ఆకలితో అక్కడనుండి వెళ్ళకూడదని వచ్చిన అందరికీ అన్నంతో పాటు బట్టలు పెట్టాలనివుందంది. ఇంత మటుకు చరిత్రలో ఏదో ఆశించి చేసిన వారిని చూశాము కాని మన నుంచీ ఏమీ కోరకుండానే మన యోగ క్షేమాలను కన్నుకోవటం విశ్వజనని అయిన అమ్మకే చెల్లింది. "నాకు పని అంటూ వుంటే – అది మీకు కనబడటమే'' అన్నది. ఎంత హాయైన ఆలోచన. అమ్మ మాటల్లోని అనురాగాన్ని ఆప్యాయతను మనం గ్రహించకల్గితే జీవితంలో కోరదగినదంటూ ఏమీ వుండదు.

ప్రేమాంబోనిధియైన అమ్మ ఒడిలో వోలలాడిన వారి ఆనందానికి అవధులుండవు. తాను భౌతికంగా మన మధ్య లేకపోయినా సర్వత్రా నిండియున్న శక్తి ఎప్పటి కప్పుడు మనకు కావలసిన అనురాగాన్ని, ఆనందాన్ని కలుగ చేస్తూనే వుంటుంది. మన ఆలోచనల ప్రతిరూపమై వున్న అమ్మను కొలవటానికి ఏ కొలత అయితే సరిపోతుంది? మానం, మేయం మాతా అమ్మేకదా!

"జయహో మాతా శ్రీ అనసూయా
రాజ రాజేశ్వరి శ్రీ పరాత్పరి,''

శ్రీ గణేశ స్తుతి

ఓం ఓంకార రూపం త్ర్యహమితి చపరం
యత్స్వ రూపం తురీయం
త్రైగుణ్యాతీత నీలం కలయతి మనసః తేజః
సిందూరమూర్తిం
యోగీంద్ర బ్రహ్మరంధ్రే సర్వగుణమయం
శ్రీ హరేంద్రేణ సంగం
గం గం గం గం గణేశం గజముఖమభితో
వ్యాపకం సర్వత్ర చిన్తయతి॥

యతోనంత శక్తిరనంతాశ్చ జీవా
యతో నిర్గుణా దప్రమేయా గుణాస్తే।
యతో భాతి సర్వం త్రిధా భేద భిన్నం
సదా తం గణేశం నమామో్యం భజామః

యతాశ్చా విరాసీ జ్జగత్సర్వమే
త్తథాబ్జాసనో ద్విశ్వగో విశ్వగోప్తాః
యదేంద్రాదయో దేవసంఘా మనుష్యాః
సదా తం గణేశం నమామో్యం భజామః

శుక్లాంబరధరం విష్ణుం, శశివర్ణం చతుర్భుజమ్॥
ప్రసన్న వదనం ధ్యాయే, త్సర్వ విఘ్నోప శాన్తయే॥

గజాననం భూతగణాధి సేవితమ్
కపిత్థజంబూఫలసార భక్షణమ్।
ఉమాసుతం శోక వినాశ కారణమ్
నమామి విఘ్నేశ్వర పాదపంకజమ్॥

INVOKING

THE BLESSINGS OF THE MOTHER OF ALL

AMMA

JILLELLAMUDI

FOR THE SUCCESSFUL
COMPLETION
OF HER PROJECT

Rear Adm. VISHNU BHAGAWAT
AVSM,

Dy. CHIEF OF NAVAL STAFF

NAVAL HEADQUARTERS
NEW DELHI-110 011.

:- అమ్మ - రాజరాజేశ్వరి -:

రచన : మల్లాప్రగడ శ్రీరంగారావు

శ్రీ రాజేశ్వరి! కాంచనామలతనో! నాగేశ్వరార్ధాంగిని!
సర్వాభీష్టదే! లోకరక్షణ కళా శ్రీ మాతృరూపేంబికే!
త్వత్కారుణ్యరసం హిజీవనధియా వాంఛన్తి యే మానవాః
తేసర్వేభవదీయ సన్నిధి వశాదానంద మాపేదిరే.

సమస్త ప్రాణుల్లోనూ వ్యక్తమయ్యే చైతన్యమే పరాశక్తి. ఆ పరాశక్తికి నామ రూపాలు లేవు. ఆ శక్తిని సాధకుడు తనకు నచ్చిన ఏదో ఒక రూపంలో భావిస్తాడు. నామ రూపాలకు అతీతమైన పరాశక్తి సాధకుల సౌకర్యం కొరకు అనేక నామరూప భేదాలతో ప్రకాశిస్తూ ఇష్ట దైవాలుగా అర్చామూర్తులుగా లోకంలో ప్రసిద్ధి పొందుతోంది. ఈ తత్వాన్ని భారతీయ పురాణ వాఙ్మయం చక్కగా విశదీకరించింది.

సమస్త భువనాలకు ఆధారమైన పరాశక్తిని 'లలిత' గా 'రాజరాజేశ్వరి' గా 'భువనేశ్వరి' గ అభివర్ణిస్తూ ఆమె అద్భుత చరిత్రను బ్రహ్మాండ పురాణంలోని లలితోపాఖ్యానం వివరించింది. హయగ్రీవుడు అగస్త్యుడికి దేవీతత్వాన్ని ప్రబోధిస్తూ ఆమె స్వరూపాన్ని రాక్షస సంహారాన్ని సన్నివేశాలను, భక్తులను అనుగ్రహించే ఫల విశేషాలను, సాధనా పద్ధతులను, ఉపాసనా రహస్యాలను వివరించాడు. ఈవివరణ అంతా శ్రీ లలితా సహస్రనామావళిగా వెలువడింది.

జిల్లెళ్ళమూడిలో అవతరించిన అమ్మ తన మాటల ద్వారా తన ఆచరణ ద్వారా ప్రేమ తత్వాన్ని ప్రబోధిస్తూనే ఈ తత్త్వం సిద్ధించడానికి అవసరమైన సాధనలను కూడా వివరించింది. అనంతమైన దివ్యశక్తి మనం గుర్తించడానికి వీలుగా పరిమితమైన రూపంలో అవతరిస్తుంది. ఈ విషయాన్నే అమ్మ "రూపం పరిమితం, శక్తి అపరిమితం" అనే మాటల్లో సూచించింది.

నామరూపాల్లో భేదం తప్ప తత్త్వం అంతా ఒక్కటే అని అమ్మ ప్రబోధించింది. ఏరూపమూ లేనివాడు గనుక దైవం ఏ రూపంలో అయినా దర్శనమిస్తాడు. ఏ పేరూ లేనివాడు గనుకే ఏ పేరుతో పిలిచినా పలుకుతాడు. "అన్ని రూపాలూ ఆయనవే గనుక రూప రహితుడు. అన్ని నామాలూ ఆయనవే గనుక నామ రహితుడు" అని వివరించింది అమ్మ. దైవం సర్వాంతర్యామి. అన్నింటిలోను అంతటా ఉండడమే కాదు. ఆ దైవం అమ్మ దృష్టిలో అన్నీ తానై ఉన్నాడు! అందుకే అమ్మ త్యాగరాజకృతిని ఉదహరిస్తూ "చీమలో దోమలో దైవం ఉండడం కాదు చీమగా దోమగా ఉన్నది దైవమే" అని ప్రకటించింది. అయినా సాధన దశలో విగ్రహారాధనకు అమ్మ ఆమోదించింది. "నది నిండుగా ప్రవహిస్తున్నా దాహం తీర్చుకొనేవాడికి దిగటానికి రేవు కావాలి." అని కూడా వివరించింది. నామ రూపాత్మకమైన దైవాన్ని మనసారా అర్చించడం ద్వారా నామ రూపాలకు అతీతమైన పర తత్వాన్ని అందుకోవచ్చునని మన ఆధ్యాత్మిక వాఙ్మయం ప్రబోధిస్తోంది.

"ప్రథమం సగుణ మాశ్రిత్యతతో నిర్గుణ మాశ్రయేత్" అన్న సంప్రదాయ సూక్తిని "నిగ్రహం కొరకే విగ్రహం" అనే మాటల్లో అమ్మ వివరించింది. ఈవిధమైన సాధనలో భాగంగానే జిల్లెళ్ళమూడిలో తన సన్నిధిలో నిత్యమూ ఉభయ సంధ్యల్లోను సుప్రభాత సంధ్యావందనాది ప్రార్థనలను, ఆలయాలలో

అర్చనలను అభిషేకాలను ఆమోదించింది అమ్మ. ప్రతి సోమవారం శ్రీ అనసూయేశ్వరాలయంలోను ప్రతి శుక్రవారం హైమాలయంలోను జరుగుతున్న శ్రీ లలితా లక్షనామార్చనల ద్వారా కోటికి పైగా లలితా నామం జిల్లెళ్లమూడిలో ప్రతి సంవత్సరము ప్రతిధ్వనిస్తూనే వుంది.

ఏదైనా జరగాలనే సంకల్పం అమ్మ అందించిన ప్రేరణగానే మనం భావించవచ్చు. "తోచిందేదో చెయ్యి. తోపింపచేసేది వాడేగా" అన్నది అమ్మ. ఆమె ఇచ్చిన ఆదేశం మనకు శిరోధార్యం. "నమాతుః పరదైవతమ్" అని ఆర్యోక్తి. ఎనలేని ప్రేమకు వాత్సల్యానికి కారుణ్యానికి పవిత్రతకు మారుపేరు మాతృమూర్తి. అందుకే వేదఋషులు దైవాన్ని తల్లిగా దర్శించారు. తరించారు. "మాతృదేవోభవ" అని శ్రుతివాక్యం. భారతీయ సంప్రదాయంలో జన్మనిచ్చిన తల్లికి విశిష్టమైన స్థానం ఉంది. అలాంటపుడు సమస్త జగత్తునకు జన్మనిచ్చిన తల్లులకు తల్లియైన "శ్రీమాత" కు ఎంతటి పూజనీయమైన స్థానం ఉందో మనం గుర్తించవచ్చు. పరతత్వాన్ని మాతృరూపంలో ఉపాసించే పద్ధతి వేద కాలం నుండి ఉన్నది. ఋగ్వేదంలో కనిపించే "అదితి" సర్వలోక జనని. ఆమెను విశ్వధాత్రిగా ముక్తిప్రదాయినిగా దేవీశూక్తం వర్ణించింది.

"దేవీ భాగవత" టీకలో "ఉపక్రమణిక" అందిస్తూ

"ఆరాధ్యా పరమాశక్తిః సర్వైరపిసురాసురైః
మాతుఃపరతరం కించిదధికం న జగత్త్రియే
ధిక్ ధిక్ ధిక్ ధిక్ చ తజ్జన్మ యోన పూజయతే శివాం
జననీం సర్వ జగతః కరుణారస సాగరామ్"

దయాసముద్రయైన విశ్వజనని కంటె పూజింప దగినవారు లేరని ఆమెను ఆరాధింపని వారి జన్మ వ్యర్థమని నీలకంఠుడు నిష్కర్షగా నిర్ణయించాడు.

తొలియైన ఆ తల్లిని ఆరాధించడానికి మార్గం ఏమిటి? ఏయే సాధనలు సాగించాలి? అని మనకు, సందేహం కలుగుతుంది. "సాధ్యమైనదే సాధన" అంటూ అమ్మ మనలను వెన్నుతట్టి ప్రోత్సహించింది. అలసులు, మందబుద్ధి యుతులు అల్పతరాయువులు, ఉగ్రరోగ సంకలితులు అయిన కలియుగంలోని మానవులు కష్టతరమైన సాధనలు సాగించలేరు. యజ్ఞయాగాది క్రతువులను అందరూ నిర్వహించలేరు. తపస్సు అందరికి ఆచరణ సాధ్యం కాదు. అందరికి అందుబాటులో ఉండే సులభమైన తరణోపాయం నామ సంకీర్తనం. అనంతమైన శక్తిని పరిమితమైన రూపం ద్వారా గుర్తించినట్లే ఆ రూపాన్ని నామం ద్వారా అందుబాటులోకి తెచ్చుకొనే మార్గమే నామ సంకీర్తనం. నామికి (నామంతో పిలువబడే దైవానికి) నామానికి భేదం లేదు. మనం ఏ పేరుతో పిలిస్తే ఆపేరు గల వ్యక్తి పలకడం నిత్యజీవితానుభవంలో చూస్తూనే ఉన్నాం. రూప సాక్షాత్కారానికి నామ సంకీర్తనమే సులభతరమైన సాధన. శ్రీరామ సందర్శనం కొరకు పరితపించిన రామదాసు "నీలఘనాభ మూర్తి వగు నిన్ను మదిం, గనగోరివేడినన్ జాలము చేసి దాగెదవు. సంస్తుతి కెక్కిన రామనామమేమూలను దాచుకోగలవు"? అని తన దైవాన్ని నిలదీసి ప్రశ్నించి రామనామం ద్వారా తరించిన మహాభక్తుడు.

అమ్మ "నామ పారాయణప్రీత" నీగుండెలో నామంతో గుడి కట్టుకోనాన్నా" అన్నది అమ్మ. గుండెలో నామంతో గుడి కట్టుకోవాలన్నా గుండెలో నామం గూడుకట్టుకోవాలన్నా అమ్మ నామం ఆర్తితో ఆలపించడమే రాచబాట! అర్కపురిలో అనుక్షణం అమ్మ నామం వినిపిస్తూ ఉండడంలోని ఆంతర్యమిదే.

"మామర్చయతు మావా విద్యాం జపతువానవా
కీర్తయేన్నామ సాహస్రం ఇదం మత్ప్రీతయే సదా ॥

సహస్రనామ పారాయణమే అమ్మకు ప్రీతి కలిగిస్తుందని బ్రహ్మాండ పురాణంలోని ఉత్తరపీఠికలోని పై శ్లోకం సాక్ష్యం చెప్తున్నది. శ్రీ లలితా సహస్ర నామ పారాయణం ఆయురారోగ్యాలను, భోగభాగ్యాలను, సమస్త పురుషార్థాలను, సకల పుణ్యఫలాలను, సమస్త విద్యలను సర్వ సంపదలను, ఆత్మజ్ఞానాన్ని ధర్మాసక్తిని, చివరకు మోక్షాన్ని సైతం ప్రసాదిస్తుందని, సకలపాపాలను పరిహరిస్తుందని సర్వభయ సందేహాలను వారిస్తుందని, సకల శత్రు వినాశం కలిగించి విజయాన్ని అనుగ్రహిస్తుందని హయగ్రీవుడు ఫలశ్రుతి విశేషాలను వివరించాడు. ఆర్తులకు దుఃఖోపశమనం, అర్థార్థులకు ఆశించిన ఫలం, జిజ్ఞాసువులకు ఆత్మజ్ఞానం, జ్ఞానులకు కైవల్యం కరతలామలకం చేసే కల్పతరువు శ్రీ లలితా సహస్ర నామావళి. ఆ బాలగోపాలం అందరు అమ్మ సన్నిధిలో నామ పారాయణం చేయడం జిల్లెళ్ళమూడిలో అమ్మ నేర్పిన మొదటి సాధన. చివరి సాధన కూడ. అనంతమైన అమ్మ ప్రేమ తత్వంలో మనం ఐక్యంకావాలని మన ఆకాంక్ష. అమ్మ బిడ్డలుగా మనందరి సాధనకు పరమార్థమదే. మన దృష్టిలో తెలిసినవారు తెలియనివారు, సామాన్యులు మహాత్ములు, సాధకులు సిద్ధులు ఉండవచ్చు గాని అమ్మ దృష్టిలో ఈ తారతమ్యం లేదు. అమ్మది 'విచక్షణ లేని వీక్షణం' ఎందరో మహానుభావులు అని త్యాగరాజు గానం చేస్తే 'అందరు మహానుభావులే' అని వివరించింది అమ్మ.

'నువ్వు సాక్షాత్తు రాజరాజేశ్వరివి' అని అమ్మతో ఒక సోదరుడంటే 'మీరు కానిది నేనేది కాదునాన్నా' అని సమాధానమిచ్చింది, 'నేను మీలాంటి దాన్నే' అని పలికి తనకు మనకు మధ్య ఉన్న సరిహద్దు రేఖను చెరిపివేసింది అమ్మ. 'అందరికి సుగతే' అని 'నా ఒడి విడిచి ఎవరూ లేరని' మీరంతా నా బిడ్డలే కాదు నా అవయవాలు కూడా" అని నిర్ద్వంద్వంగా ప్రకటించి తనతో ఐక్యాన్ని మనందరికి ప్రసాదించింది అమ్మ.

మన్నవ గ్రామంలోని బావిలో కన్పించిన రాగి యంత్రం ఏమిటో తెలియక సతమతమవుతున్న పెద్దలతో "అది రాజరాజేశ్వరీ యంత్రం" అని బాల్యం లోనే తెలియచేసి తన రాజరాజేశ్వరీ తత్వాన్ని నిగూఢంగా సూచించింది. "దరహాసోజ్జ్వలన్ముఖీ" "నానాభరణ భాసురా" "సర్వాభరణ భూషితా" వంటి లలితా నామాలు రాజరాజేశ్వరీ రూపయైన అమ్మను దర్శింపచేస్తాయి.

మనలోని అజ్ఞాన నిర్మాల్యాన్ని తొలగించుకొనే తెలివిని మనకు ప్రసాదించడానికే మన కొరకు అమ్మగా దిగివచ్చింది ఆపరాశక్తి. "తెలియనిది తెలియచెప్పడానికే నారాక" అని తన అవతార ప్రయోజనాన్ని స్వయంగా ప్రకటించింది. నామ రూపాత్మకమైన జగత్తులో దేని కది వేరుగా కన్పిస్తున్నా తత్వదృష్టిలో అంతా ఒకటిగా అనిపిస్తుంది. ఈస్థితిని వివరిస్తూనే "జ్ఞానం అంటే భావం మారటమే" అన్నది అమ్మ. "అనాది నిధనా" అయిన అమ్మకు అంతంలేదు. "మరణమంటే మార్పే కాని వినాశం కాదు" అని తన నిత్యత్వాన్ని సర్వవ్యాపకత్వాన్ని వెల్లడించింది అమ్మ. అట్టి పరిపక్వబుద్ధిని పొందినపుడు రాగద్వేషాలకు తావుండదు. అమ్మ దూరమైనది అన్న భావం కలిగినపుడు రాగద్వేషాలు విజృంభించి అశాంతికి అనర్థాలకు ఆలవాలములై అసురత్వాన్ని ప్రకోపింపచేస్తాయి. అలా కాకుండ అమ్మ మాటలను అనుక్షణం స్మరించడమేగాక ఆచరణలో నిరూపించుకుంటూ అమ్మ అనుగ్రహించిన జ్ఞాన కాంతులలో మన జీవన యాత్ర ప్రశాంతంగా సాగించుకొంటూ మనలోని తామసికవికారాలను దుష్ట ప్రవృత్తులను విచ్ఛిన్నం చేసి మన జీవితాలను వెలుగుబాటలో నడిపించమని అమ్మను ప్రార్థించుదాం. మన హృదయ వేదికలపై అవతరించి సమత్వాన్ని పెంచి వెలుగు జిలుగులను విరజిమ్మాలని భక్తితో అమ్మను ఆహ్వానించుదాం. అశాంతిని అణచి ప్రశాంతిని ప్రసాదింపుమని నిండుమనస్సులతో అమ్మకు నివేదించుకుందాం. ఇదే నిజమైన నిష్ఠ. ఇదే అసలైన ఆరాధన.

అర్కపురి యందు నలరారు హైమజనని
రాజరాజేశ్వరీ దేవి రాణ్మహే
కోరు వారికి కొంగు బంగార మగుచు
విశ్వజననిగ వసుధపై వినుతిఁగాంచె.

" సర్వేజనాః సుఖినోభవన్తు "

ఓం శాంతిః

శ్రీ శివాష్టకమ్

శ్లో॥ ప్రభుం ప్రాణనాథం విభుం విశ్వనాథం। జగన్నాథ నాదం సదానంద భాజామ్
భవత్ భవ్య భూతేశ్వరం భూతనాథం। శివం శంకరం శంభు మీశానమీడే॥

శ్లో॥ గళేరుండమాలం తనౌ సర్పజాలం। మహాకాలకాలం గణేశాది పాలం
జటాజూట గంగోత్తరం గైర్విశాలం। శివం శంకరం శంభు మీశానమీడే॥

శ్లో॥ ముదామాకరం మండనం మండయంతం। మహా మండలం భస్మభూషాధరం
తం అనాదిం హ్యపారం మహామోహమారం। శివం శంకరం శంభు మీశానమీడే॥

శ్లో॥ వటాధోనివాసం మహాట్టాట్టహాసం। మహాపాపనాశం సదా సుప్రకాశం
గిరీశం మాహేశం శివ మీశ్వరం। శివం శంకరం శంభు మీశానమీడే॥

శ్లో॥ గిరీంద్రాత్మజా సంగృహీతార్ధదేహం గిరౌ సంస్థితం సర్వదాపన్న గేహం
పరబ్రహ్మ బ్రహ్మాదిభి ర్వంద్యమానం। శివం శంకరం శంభు మీశానమీడే॥

శ్లో॥ కపాలం త్రిశూలం కరాభ్యాం దధానం। పదాంభోజ నమ్రాయ కామందదానామ్
వలీవర్ధయానం సురాణాం ప్రధానాం। శివం శంకరం శంభు మీశానమీడే॥

శ్లో॥ శరత్ చంద్ర గాత్రం గణానంద పాత్రం। త్రినేత్రం పవిత్రం ధనేశస్య మిత్రమ్
అపర్ణా కళత్రం సదా సచ్చరిత్రం। శివం శంకరం శంభు మీశానమీడే॥

శ్లో॥ హరం సర్పహారం చితాభూ విహారం। భవం వేదసారం సదా నిర్వికారం
శ్మశానే వసంతం మనోజం దహంతం। శివం శంకరం శంభు మీశానమీడే॥

శ్లో॥ స్వయం యఃప్రభాతే హరశ్శూలపాణే। పఠేత్ స్తోత్ర రత్నం త్విహప్రాప్యరత్నం
సుపుత్రం సుధాన్యం సుమిత్రం కళత్రం। విచిత్రై స్సమారాధ్య మోక్షం ప్రయాతి॥

అన్ని రూపాలూ ఆయనవే కనుక ఆయన రూప రహితుడు
అన్ని గుణాలూ ఆయనవే కనుక ఆయన గుణ రహితుడు —"అమ్మ"

అన్నపూర్ణేశ్వరీ స్తోత్రమ్

1 శ్లో॥ నిత్యానందకరీ వీరా భయకరీ సౌందర్య రత్నాకరీ
నిర్ధూతా ఖిల ఘోరపాపనికరీ ప్రత్యక్ష మాహేశ్వరీ
ప్రాలేయా చల వంశపావనకరీ కాశీపురాధీశ్వరీ
భిక్షాందేహి కృపావలంబనకరీ మాతాన్నపూర్ణేశ్వరీ।

2 శ్లో॥ నానారత్న విచిత్ర భూషణకరీ హేమాంబరాడంబరీ
ముక్తాహార విడంబమాన విలసద్వక్షోజ కుంభాంతరీ
కాశ్మీరాగురు వాసితాంగరుచిరా కాశీపురాధీశ్వరీ
భిక్షాందేహి కృపావలంబనకరీ మాతాన్నపూర్ణేశ్వరీ !

3 శ్లో॥ యోగానందకరీ రిపుక్షయకరీ ధర్మైక నిష్ఠాకరీ
చంద్రార్కానల భాసమానలహరీ త్రైలోక్యరక్షాకరీ
సర్వైశ్వర్యకరీ తపఃఫలకరీ కాశీపురాధీశ్వరీ
భిక్షాందేహి కృపావలంబనకరీ మాతాన్నపూర్ణేశ్వరీ !

4 శ్లో॥ కైలాసాచల కందరాలయకరీ గౌరీఉమాశంకరీ
కౌమారీ నిగమార్థ గోచరకరీ ఓంకార బీజాక్షరీ
మోక్షద్వార కవాట పాటనకరీ కాశీపురాధీశ్వరీ
భిక్షాందేహి కృపావలంబనకరీ మాతాన్నపూర్ణేశ్వరీ !

5 శ్లో॥ దృశ్యాదృశ్య విభూతి పావనకరీ బ్రహ్మాండ భాండోదరీ
లీలానాటక సూత్ర ఖేలనకరీ విజ్ఞాన దీపాంకురీ
శ్రీ విశ్వేశ మనఃప్రమోదనకరీ కాశీపురాధీశ్వరీ
భిక్షాందేహి కృపావలంబనకరీ మాతాన్నపూర్ణేశ్వరీ

6 శ్లో॥ ఆదిక్షాంత సమస్త వర్ణనకరీ శంభుప్రియే శాంకరీ
కాశ్మీరే త్రిపురేశ్వరీ త్రినయనీ విశ్వేశ్వరీ శ్రీధరీ
స్వర్గద్వార కవాటపాటనకరీ కాశీపురాధీశ్వరీ
భిక్షాందేహి కృపావలంబనకరీ మాతాన్నపూర్ణేశ్వరీ !

P. T. O.

7 శ్లో॥ ఉర్వీ సర్వజయేశ్వరీ జయకరీ మాతా కృపాసాగరీ
నారీ నీల సమాన కుంతలధరీ నిత్యాన్న దానేశ్వరీ
సాక్షాన్మోక్షకరీ సదా శుభకరీ కాశీపురాధీశ్వరీ
భిక్షాందేహి కృపావలంబనకరీ మాతాన్నపూర్ణేశ్వరీ !

8 శ్లో॥ చంద్రార్కానల కోటికోటి సదృశా బాలార్కవర్ణేశ్వరీ
చంద్రార్కాగ్ని సమాన కుండలధరీ చంద్రార్క బింబాధరీ
మాలా పుస్తక పాశ సాంకుశధరీ కాశీపురాధీశ్వరీ
భిక్షాందేహి కృపావలంబనకరీ మాతాన్నపూర్ణేశ్వరీ !

9 శ్లో॥ దర్వీసర్వ సువర్ణరచితా దక్షాధ్వరే సంస్థితా
వామేచారు పయోధరే మధురసా సౌభాగ్య సంపత్కరీ
భక్తాభీష్టకరీ వరా భయకరీ కాశీపురాధీశ్వరీ
భిక్షాందేహి కృపావలంబనకరీ మాతాన్నపూర్ణేశ్వరీ !

10 శ్లో॥ అన్నపూర్ణే సదాపూర్ణే శంకర ప్రాణ వల్లభే
జ్ఞాన వైరాగ్య సిద్ధ్యర్థం భిక్షాందేహిచ పార్వతీ

11 శ్లో॥ మాతాచ పార్వతీదేవి పితాదేవో మహేశ్వరః
బాంధవాః శివభక్తాశ్చ ! స్వదేశో భువనత్రయమ్.

—ఇతి శ్రీ మత్ శంకరాచార్య విరచితమ్.

"సర్వ భక్షకుడైనవాడే—భిక్షకుడు"

"అందరూ నా ఒడిలోనే తిరుగుతున్నారు—ఒడిపిడిచి ఎవరూ లేరు"

ఈ సంకల్పం మనదికాదనుకోవటమే సంకల్పరాహిత్యం "అమ్మ"

అంబాష్టకమ్

1 శ్లో॥ అంబా శాంభవి చంద్రమౌళి రబలా పర్ణా ఉమాపార్వతీ
కాళీ హైమవతీ శివా త్రినయనీ కాత్యాయనీ భైరవీ
సావిత్రీ నవయౌవ్వనీ శుభకరీ సామ్రాజ్య లక్ష్మీప్రదా
చిద్రూపీ పరదేవతా భగవతీ శ్రీ రాజరాజేశ్వరీ!

2 శ్లో॥ అంబా మోహినీ దేవతా త్రిభువనీ ఆనంద సంధాయినీ
వాణీ పల్లవపాణి వేణుమురళీ గానప్రియాలోలినీ
కళ్యాణి ఉడురాజ బింబవదనా ధూమ్రాక్ష సంహారిణీ
చిద్రూపీ పరదేవతా భగవతీ శ్రీ రాజరాజేశ్వరీ!

3 శ్లో॥ అంబానూపుర రత్నకంకణధరీ కేయూరహారావళీ
జాజీ చంపక వైజయంతి లహరీ గ్రైవేయవైరాజితా
వీణావేణు వినోద మండితకరా వీరాసనే సంస్థితా
చిద్రూపీ పరదేవతా భగవతీ శ్రీ రాజరాజేశ్వరీ!

4 శ్లో॥ అంబా రౌద్రిణి భద్రకాళి బగళా జ్వాలాముఖీ వైష్ణవీ
బ్రహ్మాణీ త్రిపురాంతకీ సురనుతా దేదీప్యమానోజ్వలా
చాముండాశ్రిత రక్షపోషజననీ దాక్షాయణీ పల్లవీ
చిద్రూపీ పరదేవతా భగవతీ శ్రీ రాజరాజేశ్వరీ!

5 శ్లో॥ అంబా శూలధనుః కుశాంకుశధరీ అర్ధేందు బింబాధరీ
వారాహీమధుకైటభప్రశమనీ వాణీ రమాసేవితా
మల్లాద్యాసురమూకదైత్యదమనీ మాహేశ్వరీ అంబికా
చిద్రూపీ పరదేవతా భగవతీ శ్రీ రాజరాజేశ్వరీ!

6 శ్లో॥ అంబా సృష్టి వినాశన పాలనకరీ ఆర్యా—సుసంశోభితా
గాయత్రీ ప్రణవాక్షరామృతరసః పూర్ణానుసంధీకృతా
ఓంకారీ వినతాసురార్చిత పదా ఉద్దండదైత్యాపహా
చిద్రూపీ పరదేవతా భగవతీ శ్రీ రాజరాజేశ్వరీ!

P. T. O.

7 శ్లో॥ అంబా శాశ్వత ఆగమాది వినుతా ఆర్యా మహా దేవతా
యా బ్రహ్మాండ పి పీలికార్చిత జననీ యావై జగన్మోహినీ
యా పంచ ప్రణవాది రేఫ జననీ యా చిత్కళామాలినీ
చిద్రూపీ పరదేవతా భగవతీ శ్రీ రాజరాజేశ్వరీ!

8 శ్లో॥ అంబాపాలిత భక్త రాజిరనిశం అంబాష్టకం యః పఠే
దంబాలోకకటాక్ష వీక్ష లలితా ఐశ్వర్య మవ్యాహతా
అంబా పావనమంత్ర రాజ పఠనాదంత్యేన మోక్ష ప్రదా
చిద్రూపీ పరదేవతా భగవతీ శ్రీ రాజరాజేశ్వరీ!

ఇతి శ్రీ శంకరాచార్య విరచితమ్.

అందరి ఆరాధ్య - అమ్మ

అందరికీ ఆరాధ్య—
అంతమూ ఆరంభము లేనిది
అంతమూ ఆరంభము గలది
అందరినీ ఆలోకించేది
అందరినీ ఆదరించేది
అందరినీ ఆనందింపజేసేది
అంతరంగ ఆరాధనీయ
ఆద్యంతమధ్యమ—ఆమె
అమ్మలగన్న యమ్మ
"అం ఆ" (అంబా) అని భాషిస్తాం!
అందుకొంటాము అలదుకొంటాము
అందరం ఆ పాదాలనే!

రచన :— ఎ.వి.వి. ప్రసాద్

ఏ పాదాలకు మ్రొక్కినా ఆ పాదాలకే అందుతాయి.

—అమ్మ

INVOKING

THE BLESSINGS OF
THE MOTHER OF ALL

AMMA
JILLELLAMUDI

FOR THE SUCCESSFUL
COMPLETION
OF HER PROJECT

HIS HOLINESS
POORNANANDA SWAMY MAHARAJ

SRI SWAMY POORNANANDA ASHRAM
SRISAILAMDAM EAST P.O.
KURNOOL Dt. (A.P.)

లఘు సూర్యోపాసన

ప్రాతః స్మరామి ఖలు తత్సవితుర్వరేణ్యం
రూపం హి మండల మృచో థతనుర్యజూంషి।
సామాని యస్య కిరణాః ప్రభవాది హేతుం
బ్రహ్మా హరాత్మకమ్‌లక్ష్యమ్ అచింత్య రూపమ్॥

ప్రాతర్నమామి తరణిం తను వాఙ్మనోభిః
బ్రహ్మేంద్ర పూర్వక సురైర్నుత మర్చితంచ।
వృష్టి ప్రమోచన వినిగ్రహ హేతుభూతం
త్రైలోక్య పాలన పరం త్రిగుణాత్మకంచ॥

ప్రాతర్భజామి సవితార మనంతశక్తిం
పాపౌఘ శత్రుభయ రోగహరం పరంచ।
త్వం సర్వలోక కలనాత్మక కాలమూర్తిం
సంసార బంధన విమోచన మాదిదేవమ్॥

లోకత్రయ మిదంభానోః ప్రాతః ప్రాతః పఠేత్తుయః
స సర్వ వ్యాధి నిర్ముక్తః। పరంసుఖమవాప్నుయాత్

(తూర్పు దిక్కుగా తిరిగి, పై శ్లోక త్రయమును పఠించుచూ సూర్యునికి నమస్కరించుచూ ఉదయముననే 6 గంటలకు ప్రార్థించవలెను. తదవంతరము క్రింది శ్లోకమునుచ్చరించుచూ నీటితో 12 సార్లు తర్పణములు విడువవలెను.

శ్లో॥ భానో భాస్కర మార్తాండ ఛండ రశ్మి దినాకరా
ఆయురారోగ్యమ్ ఐశ్వర్యం ప్రసీద భగవన్మనే॥ ... ఏ తదనంతరమూ యీ క్రింది ధ్యానం చేయవలెను.

ధ్యాయేత్ సూర్యమనంత కోటి కిరణం తేజోమయం భాస్కరం
భక్తానామ భయప్రదం దినకరం జ్యోతిర్మయం శంకరమ్
ఆదిత్యం జగదీశ మచ్యుత మజం। త్రైలోక్య చూడామణిం
భక్తా భీష్ట ఫలప్రదం దినమణిం మార్తాండ మాద్యం శుభమ్॥ ... తదనంతరమూ

మంత్రము: ఓం హ్రీం ఘృణి సూర్యాయ ఆదిత్యాయ శ్రీం॥ అని 24 సార్లు జపించవలెను.

(ఆదివారం_సప్తమి_పుష్యమి తారయున్న రోజులలో 108 సార్లు జపించవచ్చును)

P. T. O.

1. కాలాత్మా సర్వభూ తాత్మా । వేదాత్మా విశ్వతోముఖః । జన్మ మృత్యు జరావ్యాధి సంసార భయనాశనః ॥
బ్రహ్మ స్వరూపముదయే । మధ్యాహ్నేతు మహేశ్వరః । అస్తమానే స్వయం విష్ణుః త్రయీమూర్తిః దివాకరః ॥

2. ఏక చక్ర రథోయస్య దివ్యః కనకభూషితః సోయంభవతునః ప్రీతః పద్మహస్తో దివాకరః
పద్మహస్తః పరంజ్యోతిః పరేశాయ నమోనమః । అండయోనిః మహాసాక్షి ఆదిత్యాయ నమోనమః

3. కమలాసనదేవేశ ఆదిత్యాయ నమోనమః ధర్మమూర్తిః దయామూర్తిః సత్యమూర్తిర్నమోనమః
సకలేశాయ సూర్యాయ క్షాంతీశాయ నమోనమః క్షయాపస్మార గుల్మాది దుర్దోష వ్యాధినాశకమ్ ॥

4. సర్వ జ్వరహరం చైవ । కుష్టు రోగనివారణం చైవ । ఏతత్ స్తోత్రం శివప్రోక్తం । సర్వసిద్ధికరం పరమ్
సర్వ సంపత్కరం చైవ । సర్వాభీష్ఠ ప్రదాయకం సూర్యనారాయణ స్తోత్రమితి సర్వం శుభమ్ ॥

(సకల జ్వరములు, సర్వ కుష్టు రోగములూ, క్షయా పస్మార గుల్మ వ్యాధులు, సర్వ వాతాది భయంకర వ్యాధులు, పోగొట్టి ఆయురారోగ్య ఐశ్వర్యములను, యిచ్చి రక్షించునీస్తోత్రము–ప్రతినిత్యమూ దీనిని దీక్షతో జేసినవార్కి కుష్టు పాండు రోగములను గూడ పోగొట్టు శక్తిగలదీ స్తోత్ర రాజము.)

---

1. "ఏం చేసినా ఎవరిమీద అయిష్టత కలుగదో వాడే యిష్ట దైవం"
2. "ఇష్ట దైవం తప్ప నేను లేను అనుకున్నది ఉపాసన"
3, భారం వహించేశక్తి ఎక్కఢ ఉన్నదో అక్కడ మాతృత్వం ఉన్నది!
4. ఒకటి అనుకున్నప్పుడు మరొకటి జరిగితే మనల్ని మించినదేదో ఉన్నదనిపిస్తుంది!
5. నడవనివ్వని శక్తులన్నీ–నడిపించేశక్తిమీదే ఆధారపడి వున్నాయి!
6. ఎందులోనైనా ఒకే శక్తి ఉన్నది,
7. అన్ని మంత్రాలూ ఒక్కటే.
8. చెప్పిందే మంత్రం కాదు. మననంతో మంత్రమవుతుంది!
9. మనస్సే మంత్రం : శబ్దమే బీజం : దాని నిలకడలే అక్షరాలు.
10. మంత్రమంటే భగవంతుని రూపమే !
11. తృప్తినీ, హాయినీ, శాంతినీ-ఇచ్చి సందేహనివృత్తి చేయగలిగినదే-మంత్రం.

—అమ్మ

అష్టాదశ శ్లోకి గీతః

1 నకాంక్షే విజయంకృష్ణ, నచ రాజ్యం సుఖానిచ,
కింనోరాజ్యేన గోవింద! కింభోగై ర్జీవితేనవా॥

2 నజాయతే మ్రియతేవాకదాచిత్ నాయంభూత్వా
భవితావానభూయ: అజోనిత్య శాశ్వతో యం
పురాణో నహన్యతే హన్యమానే శరీరే॥

3 తత్వవిత్తు మహా బాహో గుణ కర్మవిభాగయోః
గుణాగుణేషువర్తంతే ఇతిమత్వాన సజ్జతే॥

4 బ్రహ్మార్పణం బ్రహ్మ హవిర్బ్రహ్మగ్నౌ, బ్రహ్మణాహుతం
బ్రహ్మైవతేన గంతవ్యం బ్రహ్మ కర్మ సమాధినా॥

5 విద్యా వినయ సంపన్నే బ్రాహ్మణే గవిహస్తిని
సునిచైవ స్వపాకేచ పండితా సమదర్శినః॥

6 శనైశనైర్యు పరమే బుద్ధ్యా ధృతిగృహీతయా
ఆత్మ సంస్థం మనః కృత్వాన నకించిదపి చింతయేత్॥

7 భూమిరాపోనలవాయు: ఖంమనో బుద్ధిరేవచః
అహంకారం ఇతీయంమే భిన్నా ప్రకృతిరష్టధా॥

8 ఓం ఇత్యేకాక్షరంబ్రహ్మవ్యా హరన్మామనుస్మరన్
యః ప్రయాతిత్యజం దేహం సయాతి పరమాంగతిమ్॥

9 అనన్యాశ్చింత యంతోమాం యేజనాః పర్యుపాసతే
తేషాంనిత్యాభియుక్తానాం యోగ క్షేమంవహామ్యహమ్॥

10 అథవా బహునైతేనా కిం జ్ఞాతేన తవార్జున
విష్టభ్యాహమిదంకృత్స్నం యేకాంశేన స్థితోజగత్.॥

11 మద్కర్మకృన్మ మత్పరమో మద్భక్త సంగవర్జితః
నిర్వైర సర్వభూతేషు య-స్సమామేతి పాండవ॥

12 యధా సర్వగతంసౌక్ష్మాత్ సర్వగతాక్ ఆకాశానో పలిప్యతే
తధా సర్వత్రావస్థితో దేహే తధా త్మనోపలిప్యతే॥

P. T. O.

13 అనపేక్షః శుచిర్భ్యాత్వా ఉదాసీనో గతవ్యథః
సర్వారంభ పరిత్యాగయో మద్భక్త స్సమే ప్రియః

14 ప్రకాశంచ ప్రవృత్తించ మోహమేవచ పాండవః
సద్వేష్టి సంప్రవృత్తాని యనివృత్తానికాంక్షతి॥

15 అహంవైశ్వానరోభూత్వా ప్రాణినాందేహమాశ్రితః
ప్రాణాపాన సమాయుక్తః పచామ్యన్నం చతుర్విధం

16 యః శాస్త్రవిధముత్సృజ్య వర్తతే కామకారతః
నససిద్ధిం అవాప్నోతి, న సుఖం నపరాంగతిమ్.

17 అనుద్వేగకరం వాక్యం సత్యంప్రియ హితంచయత్
స్వాధ్యాయాభ్యసనం చైవవాంఙ్మయం తప ఉచ్యతే

18 సర్వధర్మాన్పరిత్యజ్య మామేకం శరణం వ్రజ
అహం త్వా సర్వపాపే భ్యో మోక్ష యిష్యామి మాశుచః

ఫలశ్రుతి

1 మహా పాపాది పాపాని గీతా ధ్యానం కరోతిచేత్
క్వచిత్ స్పర్శం న కుర్వంతి నళినీ దళమంబువత్

2 గీతాయాః పుస్తకం యత్ర యత్ర పాఠః ప్రవర్తతే
తత్ర సర్వాణి తీర్థాని ప్రయాగాదీని తత్రవై

3 గీతాశ్రయో హం తిష్ఠామి గీతామే చోత్తమం గృహం
గీతా జ్ఞానముపాశ్రిత్య త్రీన్ లోకాన్పాల యామ్యహం

4 యో ష్టాదశ జపేన్నిత్యం నరో నిశ్చలమానసః
జ్ఞానసిద్ధిం స లభతే తతో యాతి పరంపదమ్

5 గీతామే పరమావిద్యా బ్రహ్మరూపా న సంశయః
అర్ధమాత్రా క్షరా నిత్యా స్వానిర్వాచ్య సదాత్మికా

(ఇతి అష్టాదశ శ్లోక గీతావళి/ఫలశ్రుతి సమాప్తం.)

మీనాక్షీ పంచరత్నములు

1 శ్లో॥ ఉద్యద్భాను సహస్రకోటి సదృశాం కేయూర హారోజ్జ్వలాం
బింబోష్ఠీం స్మితదంత పంక్తి రుచిరాం పీతాంబరాలంకృతామ్
విష్ణుబ్రహ్మ సురేన్ద్ర సేవిత పదాం తత్వస్వరూపాం శివాం
మీనాక్షీం ప్రణతోస్మి సంతత మహం కారుణ్య వారాంనిధిం॥

2 శ్లో॥ ముక్తాహార లసత్కిరీట రుచిరాం పూర్ణేందు వక్త్రప్రభాం
శింజన్నూపుర కింకిణీం మణిధరాం పుష్పప్రభా భాసురాం
సర్వాభీష్ఠ ఫలప్రదాం గిరిసుతాం వాణీ రమా సేవితాం
మీనాక్షీం ప్రణతోస్మి సంతత మహం కారుణ్య వారాంనిదిం॥

3 శ్లో॥ శ్రీవిద్యాం శివవామ భాగనిలయాం హ్రీంకార మంత్రోజ్వలాం
శ్రీ చక్రాంకిత బిందుమధ్య వసతిం శ్రీమత్సభానాయికాం
శ్రీమత్ షణ్ముఖ విఘ్నరాజ జననీం శ్రీమత్ జగన్మోహినీం
మీనాక్షీం ప్రణతోస్మి సంతత మహం కారుణ్య వారాంనిధిం॥

4 శ్లో॥ శ్రీమత్ సుందరనాయకీం భయహరాం జ్ఞానప్రదాం నిర్మలాం
శ్యామాంబాం కమలాస నార్చిత పదాం నారాయణస్యానుజాం
వీణా వేణు మృదంగ వాద్య రసికాం నానావిరాడంబికాం
మీనాక్షీం ప్రణతోస్మి సంతత మహం కారుణ్య వారాంనిధిం॥

5 శ్లో॥ నానాయోగి మునీంద్ర హృద్య వసతిం నానార్థ సిద్ధి ప్రదాం
నానా పుష్ప విరాజి తాంఘ్రి యుగళాం నారాయణే దర్చితాం
నాదబ్రహ్మ మయీం పరాత్పరపరాం నానార్థ తత్వాత్మికాం
మీనాక్షీం ప్రణతోస్మి సంతత మహం కారుణ్య వారాంనిధిం॥

"అన్నిటా యిమిడియున్న శక్తి దైవత్వం"
"ఇతరులలో దైవత్వాన్ని చూస్తున్నంతసేపూ
మనలో దైవత్వం కలుగుతుంది". —"అమ్మ"

We acknowledge our grateful thanks to the following-

For the encouragement we have had in bringing up this Souvenir-dedicated on 8th of Aug. 1994 to the **DIVINE MOTHER—JAGAT JANANI— OUR AMMA JILLELLAMUDI.**

(1) Adm. L. RAMDAS
PVSM AVSM Vr. C. VSM ADC
Chief of Naval Staff (Rtd.)
at Ramu Farms BHAI MALA (Vill)
Alibagh Dt. MAHARASHTRA

(2) Vice Adm. D. B. KAPILA
AVSM VSM
Director General
Naval Projects
VISAKHAPATNAM.

(3) Rear Adm. VISHNU BHAGAWAT
AVSM
Dy. Chief of Naval Staff
Naval Headquarters
NEW DELHI-110 011.

(4) Rear Adm. S. C. BINDRA (Rtd.)
Business Adviser in India
Sambwang Group—SINGAPORE
P & 8A Hauzkhas Enclave NEW DELHI-16.

(5) Commodore (Rtd.) V. K. KAPOOR
YSM VSM
General Manager
Indian Express Bldg.,
NEW DELHI P.O.

(6) Sri R. PARTHA SARADHI, I.A.S.,
7/2 RT (Old)
Vijayanagar Colony
HYDERABAD (A.P.)

(7) His Holiness POORNANANDA SWAMY MAHARAJ
Sri Swamy Poornananda Ashram
Srisailam Dam East P. O.
KURNOOL Dt. (A.P.)

With Best Compliments From:

JAMES CAMPION

James Campion
131/5, 1st Lane,
Old Pattabhipuran
GUNTUR - 522 006
Phone: (0863) 31157

Rameshchandra & Co.

STEEL DIVISION

COMISSION AGENTS FOR PIG IRON, C.I.R. SCRAP, SCULL SCRAP, WIRE RODS, STEEL BILLETS INGOTS, SLAG, CHEMICALS, GASES & COKE PRODUCTS OF VISAKHAPATNAM STEEL PLANT & EXPORTERS

TRANSPORT DIVISION

Transporters & Brokers for suppliers of Trucks for any destination in India, We also supply Trailors, Cranes Dumpers & Loaders.

TIMBER DIVISION

Suppliers of All kinds of Timber To Navy, Shipyards & Ports all over India, also tol all Indian Railways, defence Factories, MDL. Public & Private sectors. Dock Blocks, Staging & Scaffolding Boards. Launching Beams, Match Covers, Ladders wood ETC.

PESTICIDES DIVISION

C & F Agents for Hyderabad Chemicals & Suppliers Ltd. Hyd for their wide range of pesticides for farms, Mangotrees, coconut trees, Vegetables & other Trees.

TELEPHONE NOS
STD : 0891
OFF : 46726-48823
RES : 48590
FAX : 0891-48823
GRAM: LUMBERLAND-VIS-20

OFFICE
51 R.T.C. COMPLEX
DWARAKANAGAR
VISAKHAPATNAM 530020 (AP)